ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

శనివారం 5 వ పేజీ

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రూపాయి	పోస్టు ద్వారా రూపాయి
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి
పవిత్ర వార పత్రిక 10-35 ప్రసార
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప నేస్తం
వారం వారం తప్పక చదవండి
పేజీలు : 64 * వెల : 40 పైసలు

సంపుటి 10 :: సంచిక 283 | విజయవాడ, ఏప్రిల్ 18, 1970 శనివారం | 6 పేజీలు :: 12 పైసలు

అపాయాలను దాటి అవనీతలాన్ని చేరుతున్న అపోలో వీరులు

పసిఫిక్ సముద్రంలో దిగడానికి రోదసీ యాత్రికుల సన్నాహాలు

నిర్ణీత ప్రాంతానికి అమెరికా విమానాలు, నౌకలు పెక్కింటి తరలింపు

హ్యూస్టన్, ఏప్రిల్ 17—

అపోలో—13 అంతరిక్ష యాత్రికత్రయం అత్యంత ప్రమాదకరమైన తుదిఘట్టంలో ప్రవేశించడానికి సమాయత్తమౌతున్నారు.

పసిఫిక్ మహాసముద్రంలో దిగనున్న రోదసీ యాత్రికత్రయాన్ని సురక్షితంగా తీసుకు రావడానికి అమెరికా విమానాలను, నౌకలను నిర్ణీత ప్రాంతానికి తరలించారు.

అంతరిక్ష యాత్రికులు జేమ్స్ లొవెల్, ఫ్రెడ్ హేయిజ్, జాన్ స్విగర్టులు నిరంతరం గ్రౌండ్ కంట్రోల్ నుంచి వస్తున్న ఆదేశాలను, సూచనలను ఎదిరిస్తూ వున్నారు.

నారియుండు ప్రస్తుతం వున్న ప్రధాన లక్ష్యం లోపభూయిష్టమైన సర్వీసు మోడ్యూలును, ఎరికరాలను ధ్వంసంచేసి భూమి వాతావరణంలో వేడికి తట్టుకొని లూనార్ మోడ్యూల్ నుంచి ప్రధాన నౌకలోకి ప్రవేశించడం.

ఇంకా పెక్కు క్లిష్ట పరిస్థితులను అంతరిక్ష యాత్రికులు ఎదుర్కొనవలసి వుంటుంది.

ప్రధాన నౌక నుంచి సర్వీస్ మోడ్యూల్‌ను వేరుచేయడం ఒక్కటే ఆందోళన కలిగించే రోదసీ పరిశోధనా సంస్థ అధికారులు [illegible]

అంతరిక్ష యాత్రికులు భూమి వాతావరణంలోకి వేగమంతటి తమ గమనాన్ని క్రమేణా తగ్గించుకొనవలసి వుంటుంది.

న్యూజిలాండ్‌కు తూర్పుగా సరిగా నిర్దేశించిన ప్రదేశంలో దిగడానికి 20 నుంచి 25 సెకండ్ల పాటు ఇంజన్‌ను ప్రేల్చవలసి వుంటుంది.

అంతా సవ్యంగా జరిగితే అపోలో నౌకను పారాచ్యూటుద్వారా పసిఫిక్‌లో దింపుతారు.

అప్పుడు అపోలో—13 సిబ్బంది అమెరికా నౌకా దళానికి చెందిన హెలికాప్టర్ కోసం వేచిచూస్తారు.

గత రాత్రి జేమ్స్ లొవెల్, హెయిజ్, స్విగర్టులు పూర్తిగా విశ్రాంతి గైకొన్నారు.

అపోలో వీరులను ఆదుకొనడానికి నౌకల పయనం

యు. ఎస్. ఎస్. ఐ. దిజ్జు. ఒజిమానౌక.

ఏప్రిల్ 17—ఇవాళ రాత్రి పసిఫిక్ సముద్రంలో దిగనున్న అంతరిక్ష యాత్రికులను తిరుగు దారిదాకా ఆదుకొనడానికి [illegible] నౌక [illegible] వెళ్ళింది.

పాగొపా దక్షిణంగా 967.2 కిలోమీటర్ల దూరంలో అంతరిక్ష యాత్రికులు దిగుతారు. రోదసీ యాత్రికులు దిగడానికి మూడు గంటలు ముందుగా ఆ నౌక అక్కడికు చేరుకుంటుంది.

అంతరిక్ష యాత్రికులు దిగే ప్రాంతంలో చుట్టు 804.6 కిలోమీటర్ల మేరకు ఒక మోస్తరు గాలులువీయవచ్చునని వాతావరణ పరిశోధనశాలవారు భావిస్తున్నారు.

అంతరిక్ష యాత్రికులను తీసుకొని వచ్చే కార్యక్రమంలో రెండు సి-130 హెర్క్యులస్ రవాణా విమానాలలో మరి రెండు విమానాలు పాల్గొంటాయి.

అపోలో-13 పురోగతి

అపోలో-13 అంతరిక్ష నౌక భారత కాలమానం ప్రకారం నేటి ఉదయం 6-45 గంటలకు భూమి నుంచి 102,832 మైళ్ళ దూరంలో వున్నది. అప్పుడు దాని వేగం గంటకు 8828 మైళ్ళు.

గత రాత్రి 10-43 గంటలకు ఆ నౌక భూమికి 116275 మైళ్ళ దూరంలో వున్నది.

అపోలో-13 నౌక ప్రమాద కారణం

ఆక్సిజన్ టాంకు పేలుడని సాంకేతిక నిపుణుల భావన

హ్యూస్టన్, ఏప్రిల్ 17—అపోలో—13 అంతరిక్ష నౌకకు సోమవారం జరిగిన ప్రమాదానికి కారణం ఆక్సిజన్ టాంకు పేలుడు కావచ్చునని, ఆ ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న సాంకేతిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

అపోలో కార్యక్రమాల నిర్వహణ మేనేజర్ మేజర్-జనరల్ కామ్యూల్ పిరిప్స్ అధ్యక్షతన ఒకబృందం అపోలో-13 ప్రమాదాన్ని ఎదుర్కొన్న సందర్భంలో పంపిన సమాచారాన్ని పరిశీలించి సాంకేతిక బృందం అభిప్రాయపడింది.

రోదసీ నౌక క్రింద భాగంలోగల సర్వీస్ మోడ్యూల్‌లో రంధ్రం పడడమే ఈ పేలుడుకు కారణమని భావిస్తున్నారు.

అపోలో—13 కమాండర్ జేమ్స్ లొవెల్

ధృఢవైఖరితో నక్సలైట్ చర్యల నిరోధం

లోకసభలో హోంమంత్రి శ్రీ చవాన్ హామీ

పశ్చిమ బెంగాల్‌లో బాంబుల తయారీ గురించి ప్రస్తుతం దర్యాప్తు జరుగుతున్నట్టు ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17—

పశ్చిమ బెంగాల్‌లో రహస్యంగా బాంబులను తయారుచేయడాన్ని గురించి ఇంకా దర్యాప్తు కొనసాగుతున్నదని, ఈ వ్యవహారంలో సంబంధం కలిగి వున్న పార్టీలేవో, వ్యక్తులెవరో ఇప్పుడే తెలుసుకొనడం కష్టమని నేడు లోకసభలో హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ తెలియజేశారు.

ఈ విషయాన్ని గురించి సభ్యులు అడిగిన పెక్కు అనుబంధ ప్రశ్నలకు శ్రీ చవాన్ బదులు చెబుతూ రహస్యంగా తయారైన బాంబులను ఎట్టుకొనడానికి, వాటి స్థావరాలను కనుగొనడానికి ఏదో విధమైన ఉద్యమాన్ని ప్రారంభించవలసి వుంటుందని తెలిపారు.

ఇప్పటికి అందిన సమాచారాన్ని బట్టి ఈ బాంబులను తయారుచేయడంలో ఏ ఒక ఫ్యాక్టరీకి సంబంధం లేనట్టు కనిపిస్తున్నదని కాని, బాంబులు విరివిగా ప్రయోగించబడుతున్నవనడంలో సందేహం లేదని ఆయన అన్నారు.

శ్రీ డి. అపుత్ అడిగిన ప్రశ్నకు శ్రీ చవాన్ సమాధానమిస్తూ, బాంబుల తయారీకి కావలసిన మూలపదార్థాలు ఏ విధంగా దొరకబడుతున్నవనే విషయాన్ని దర్యాప్తు జరపవలసి వున్నదని చెప్పారు.

రహస్యంగా బాంబులు తయారు చేస్తున్న శక్తులను బయటపెట్టకుండా కొందరు పోలీసు ఉద్యోగులు కాపాడుతున్నారన్న విషయమై తనకు ఎటువంటి నిర్దిష్టమైన సమాచారం అందలేదని చెప్పారు.

ఈ బాంబుల వినియోగం గురించి తన కార్యకర్తలకు కొన్ని ఆదేశాలిస్తూ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఒక సర్క్యులర్‌ను పంపిందన్న విషయాన్ని గురించి కూడా తనకు ఎట్టి సమాచారం చేరలేదని ఆయన అన్నారు.

బాదల్‌పూరు, కలకత్తా విశ్వవిద్యాలయాలలో జరిగిన "తీవ్రమైన" సంఘటనలపట్ల నేడు లోకసభలో హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఆందోళన వ్యక్తం చేశారు.

పరిస్థితిని ఎదుర్కొనడానికి అవసరం కలిగినట్లు మార్గాల గురించి విద్యామంత్రితో తాను చర్చలు జరపనున్నానని ఆయన తెల్పారు.

శ్రీ సీతారామ్ కేసరి, ఇతర సభ్యులు అడిగిన ప్రశ్నలకు హోం మంత్రి బదులు చెబుతూ, పోలీసులు సాధారణంగా విద్యా సంస్థలలో ప్రవేశించరని తెలిపారు.

అయితే, ఇది చాల ప్రధానమైన విషయమని, కొన్ని విద్యా సంస్థలు అతివాద శక్తుల కార్యకలాపాలకు కేంద్రాలుగా మారినవన్న అభిప్రాయంలో తాను పాలుపంచుకున్నానని, కొందరు ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ సంఘటనలలో సంబంధాలు కలిగి వుండడం మరొకగమనార్హమైన విషయమని శ్రీ చవాన్ ప్రకటించారు.

తేజ్‌పూరు కోర్టుమీద ఎర్ర జెండా ఎగిరిన సంఘటన

మార్చి 16 వ తేదీన తేజ్‌పూరు కోర్టు భవనం మీద జాతీయ పతాకాన్ని తొలగించి, ఎర్రజెండా ఎత్తిన ఉదంతాన్ని గురించి విచారణ జరపడానికి కమిషన్‌ను నియమించాలన్న అభ్యర్థనను నేడు లోకసభలో హోమ్ మంత్రి శ్రీ వై.బి. చవాన్ తిరస్కరించారు.

శ్రీ హేమబరువా అడిగిన ప్రశ్నకు హోంమంత్రి శ్రీ చవాన్ సమాధానమిస్తూ ఈ సంఘటన సందర్భంలో ఒకనిని పోలీసులు అరెస్టు చేశారని, అతనిపై కేసు నడుస్తున్నదని తెలిపారు.

జాతీయ పతాకాన్ని తొలగించడాన్ని క్రిమినల్ నేరంగా ప్రభుత్వం పరిగణిస్తుందా అని శ్రీ హేమబరువా ప్రశ్నించగా అది క్రిమినల్ నేరమేనని శ్రీ చవాన్ అంగీకరించారు.

ఇట్టి దురాగతానికి పాల్పడిన వ్యక్తులపై 379 వ సెక్షన్ కింద నేరాన్ని మోపినట్టు ఆయన తెలిపారు.

జాతీయ పతాకాన్ని అగౌరవపరచడాన్ని నివారించడానికి ప్రత్యేకంగా ఒకటి ప్రవేశపెట్టాలని ప్రభుత్వం సంకల్పించినట్లు కూడా ఆయన చెప్పారు.

శ్రీ వెంకట సుబ్బయ్య అడిగిన ప్రశ్నకు హోం మంత్రి బదులు చెబుతూ, ఈ పవిత్ర హోదాలలో దృఢవైఖరిని అవలంబించాలనడంలో సందేహం లేదన్నారు. ఇందుకు భిన్నంగా ఎట్టి అభిప్రాయమైనా కలిగేటట్టుగా తన ప్రకటనలు వుంటే వాటిని సరిదిద్దుకొనడానికి తాను చెయ్యవలసినదేమి శ్రీ చవాన్ స్పష్టం చేశారు.

తేజ్‌పూరు ఉదంతం దృష్ట్యా నిర్దిష్ట కార్యకలాపాలను గురించి విచారణ జరపడానికి కమిషన్‌ను నియమిస్తారా అని శ్రీ రవి అడుగగా, కమిషన్‌ను నియమించవలసిన అవసరం లేదని, కావలసినది కమిషన్‌లు కాదని, దృఢమైన చర్యలు మాత్రమే అవసరమని, కమిషన్లు వేయడం మంచే సమస్యను వాయిదా వేయడమే కాగలదని శ్రీ చవాన్ వివరించారు.

సుప్రీం కోర్టులో శ్రీ గిరి సాక్ష్యం

ఏప్రిల్ 20 వ తేదీన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— రాష్ట్రపతి ఎన్నిక వివాదం కేసులో రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి సుప్రీంకోర్టులో వచ్చే సోమవారంనాడు సాక్ష్యమిస్తారు.

ఈ విషయాన్ని శ్రీ గిరి తరపున న్యాయవాది శ్రీ సి. కె. దఫ్తారీ నేడు కోర్టువారికి తెలియజేశారు.

ప్రపంచ బ్యాంకి నిపుణుల బృందం

హైదరాబాద్‌లో అధికారులతో చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17— పేద సంవత్సరాల వయస్సు వచ్చిన అర్హత గల ఉపాధ్యాయులకు తిరిగిపాఠశాలకు వెళ్ళే సౌకర్యం లేదా అనే ఏండ్ల వరకు సర్వీసులో కొనసాగించేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేయవచ్చునని రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ హైస్కూల్స్ పాలక వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఎయిడెడ్ పాఠశాలలలోని ఉపాధ్యాయులు అరవయేండ్ల అర్హతగలిగి పనిచేయగలిగితే 65 సంవత్సరాలవరకు సర్వీసులో కొనసాగవచ్చునని ఇటీవల కోర్టు ఉత్తర్వు జారీ అయింది.

టీచర్లకు ఉద్యోగ పరిమితి

అరవై ఏళ్ళుగా నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17— 55 సంవత్సరాల వయస్సు వచ్చిన అర్హత గల ఉపాధ్యాయులకు తిరిగిపాఠశాలకు వెళ్ళే సౌకర్యం లేదా అనే ఏండ్ల వరకు సర్వీసులో కొనసాగించేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేయవచ్చునని రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ హైస్కూల్స్ పాలక వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఎయిడెడ్ పాఠశాలలలోని ఉపాధ్యాయులు అరవయేండ్ల అర్హతగలిగి పనిచేయగలిగితే 65 సంవత్సరాలవరకు సర్వీసులో కొనసాగవచ్చునని ఇటీవల కోర్టు ఉత్తర్వు జారీ అయింది.

మైసూరుతో వున్న సరిహద్దు వివాదం

మహారాష్ట్ర ఎం.పి. లకు ప్రధాన మంత్రి హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 — మైసూరులో వున్న సరిహద్దువివాదాన్ని, అందుకు సంబంధించిన పార్టీల సహకారంతో వీలైనంత తొందరలో పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న తనను కలుసుకున్న మహారాష్ట్రకు చెందిన అధికారపక్ష కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల ప్రతినిధి వర్గానికి తెలియజేశారు.

ఆ ప్రతినిధి వర్గానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ నాయకత్వం వహించారు.

హోం మంత్రి శ్రీ చవాన్ మినహా మహారాష్ట్రకు చెందిన కేంద్ర మంత్రులందరూ ఆ ప్రతినిధి వర్గంలో వున్నారు. మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వసంతరావు పాటిల్ కూడా ఆ ప్రతినిధి వర్గంలో ఉన్నారు.

ఇంజనీరింగ్ సూపర్‌వైజర్ల రిక్రూట్‌మెంట్ పరీక్ష

ఫలితాలను అమలు జరపరాదని హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 17— గత మార్చి 18వ ఆంధ్ర సర్కిల్ హౌస్‌మాస్టర్ జనరల్ ప్రకటించిన ఇంజనీరింగ్ సూపర్‌వైజర్ రిక్రూట్‌మెంట్ పరీక్ష ఫలితాలను అమలుజరపరాదని న్యూఢిల్లీ తంతి, తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ జబల్పూర్ టెలికమ్యూనికేషన్ శిక్షణ కేంద్రం డైరెక్టర్, ఆంధ్ర సర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్‌కు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ రామభద్రరాజు గతబుధవారంనాడు ఆదేశం పంపారు.

పరీక్ష ఫలితాలను, పోటీదారులను సవాలు చేస్తూ విజయవాడ టెలి ఇన్స్పెక్టర్ శ్రీ పరమేశ్వరరావు, మరి ఇద్దరిలుగసు దాఖలుచేసిన రిట్ పిటిషన్‌పై ఈ ఆదేశాలను జారీ చేశారు.

సమర్థులే పార్లమెంటరీకి డైరక్టర్ జనరల్ అయిదుగురు పోస్టు మాస్టర్లు ఇవ్వడం భారత ప్రభుత్వం జారీచేసిన రిక్రూట్‌మెంట్ నిబంధనలను ఉల్లంఘన జరగడం అని పిటిషనర్లు పేర్కొన్నారు.

పోస్టల్ రిజర్వేషన్ కోటాను 25 శాతం నుంచి 25 శాతానికి అక్రమంగా తగ్గించారని కూడా వారు ఆరోపించారు.

ఇచ్చే నెల పేరు లేదా కొన్ని పదాల ఉద్యోగులు మాత్రమే నిర్వహించే సంక్షిప్తంగా పోస్టు మాస్టర్ పరీక్ష అక్రమమైనదని, దానిని నిలిపివేయాలని పిటిషనర్లు అభ్యర్థించారు.

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు నిర్ణయం

సేలం, హోస్పేటలలో కూడా ప్రారంభం చేయనున్నట్టు లోకసభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17—

విశాఖపట్నం, సేలం, హోస్పేటలలో ఉక్కు ఫ్యాక్టరీలు నెలకొల్పనున్నట్టు లోకసభలో నేడు ప్రధాని ఇందిరా గాంధి ప్రకటించారు.

ఉక్కు, భారీ ఇంజనీరింగ్ మంత్రిత్వశాఖ పద్దులపై చర్చ సందర్భంలో మాట్లాడుతూ విశాఖపట్నం, హోస్పేట ఉక్కు ఫ్యాక్టరీలు మేకర్ ఉక్కును, సేలం ఫ్యాక్టరీ ప్రత్యేక ఉక్కును, ఉత్పత్తి చేయగలదని ఆమె చెప్పారు.

300 కోట రూపాయలతో గోదావరి రిజర్వాయర్

ఇచ్చంపల్లివద్ద నిర్మించడానికి పరిశీలన : ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17— ప్రతిపాదించిన గోదావరిపై రిజర్వాయర్‌ను నెలకొల్పడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ప్రకటించారు.

శ్రీరాంపూరు నుంచి వచ్చిన తరువాత ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుమారు 300 కోట్ల రూపాయలు కర్చుతో ఈ రిజర్వాయర్ నిర్మించేందు సంవత్సరాలలో పూర్తికావచ్చునని పేర్కొన్నారు.

నీటిపారుదలలో ఇప్పుడు వృథాగా గోదావరి జలాలను నిల్వ చేయడానికి రిజర్వాయర్ అవసరమని ముఖ్యమంత్రి వర్ణించారు.

గోదావరి కాటన్ బ్యారేజ్ నిర్మాణం త్వరగా పూర్తికావడానికి ప్రయత్నాలలోనే ఇతర్రాకూడా ధనం కేటాయించగలమని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి పంగిడి పాడుకు ప్రారంభోత్సవం చేసిన తరువాత నేటి నాయుంత్రం తిరిగి వచ్చారు.

శ్రీ ధవాన్ పదవీ సలహాదారుడు

శ్రీ టి. సి. మోహన్ నియామకం

కలకత్తా, ఏప్రిల్ 17 — పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ధవాన్ తన ప్రధాన సలహాదారుడుగా శ్రీ టి. సి. మోహన్‌ను నేడు నియమించారు. శ్రీ ఎ. ఎస్. రిద్యాయిని అయనకు సలహాదారుడుగా నియమించబడ్డారు.

చాయ్‌బాసాలో కర్ఫ్యూ పొడిగింపు

పాట్నా, ఏప్రిల్ 17— జిల్లాలోని చాయ్‌బాసా పట్టణంలో కర్ఫ్యూను మరొక 48 గంటలపాటు పొడిగించారు.

హైదరాబాద్, ఏప్రిల్ 17— సింథటిక్ ఫైబర్స్ ప్రాజెక్టు చెందిన మూడు వేల అయిదువందల కర్మాగార ఉద్యోగులు నేడు 39 వ రోజులోకి ప్రవేశించింది.

ఈ నెల 12 న అరెస్టయిన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్యూల్ మరి అయిదుగురి రెండో రిమాండ్‌ను తిరస్కరించారు.

జయప్రదంగా సర్వీస్ మోడ్యూల్ వేర్పాటు

న్యూయార్క్, ఏప్రిల్ 17—

ప్రధాన నౌకనుంచి సర్వీసు మోడ్యూల్‌ను అంతరిక్ష యాత్రికులు నేడు మధ్యాహ్నం 6-46 గంటలకు జయప్రదంగా వేర్పాటు చేశారు.

వేర్పాటైన సర్వీసు మాడ్యూల్‌లో ఒక భాగం కనిపించడంలేదని అంతరిక్ష యాత్రికులు చెప్పారు.

[illegible] కొన్నంతి సర్వీసు మోడ్యూల్‌ను అంతరిక్ష యాత్రికులు నేడు చేసినప్పుడు మేజర్ జేమ్స్ లొవెల్ ఈ సంగతి చెప్పారు.

నేడు మధ్యాహ్నం 6.15 గంటలకు [illegible] భూమికి [illegible] 933 కిలోమీటర్ల దూరంలో వున్నారు.

[illegible] 10 వేల 880 కిలోమీటర్ల [illegible] భూమి లాగికి తీసుకువస్తున్నది.

[illegible] సముద్రంలో నిర్దిష్టస్థానంలో దిగడానికి ప్రధాన దిశను మార్చుకొని [illegible] ఇంధనాన్ని వేర్పేయగా సర్వీసు మోడ్యూల్ నేడు [illegible].

ప్రెసిడెంట్ నిక్సన్‌కు ఇందిరా గాంధి సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 — అపోలో—13 అంతరిక్ష యాత్రికులు సురక్షితంగా భూమికి తిరిగివచ్చినందుకు వ్యక్తిచేస్తూ ప్రెసిడెంట్ నిక్సన్‌కు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సందేశం పంపారు.

ఆమె తన సందేశంలో ఇలా పేర్కొన్నారు:

మానవోపేత అంతరిక్ష యాత్రికుల బృందం నుంచి [illegible] తిరిగి రావడం [illegible] రాకపోవడం [illegible] ఎంతగానో [illegible]

చంద్రనౌక చోదకుడు ఫ్రెడ్ హైజ్

శనివారం
చైత్ర శు॥ ద్వాదశి
పూర్వా॥ వు॥ 8–45
–33 నుంచి 1–11 వరకు

ఏప్రిల్ 19 ఆదివారం
హేమలంబసంవత్సర చైత్ర శు॥ త్రయోదశి
ఏకా॥ రా॥ 9–42 ఉత్తరా॥ సా॥ 5–44
వర్జ్యం॥ రా॥ 2–38 నుంచి 4–24 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఘోరాపరాధం

గాంధీజీపై వ్రాసిన గ్రంథాలను, ఆయన వ్రాసిన పుస్తకాలను సక్సలైట్ భావాలు గల కొందరు విద్యార్థులు కలకత్తాలో దహనం చేశారన్న వార్త ఒక్క సక్సలైట్లను మినహాయించి, భారతీయు లందరిని– వారు ఏ పార్టీకి చెందిన వారైనా,ఎలాంటి రాజకీయాభిప్రాయాలు కలవారైనా–కలచివేస్తుందనడం నిర్వివాదం.

గాంధీజంతో కొందరు ఏకీభవించకపోవచ్చు: ఆయన లక్షించిన రాజకీయ, సాంఘిక, ఆర్థిక విధానాలు మరి కొందరికి అంగీకార యోగ్యం కాకపోవచ్చు.

అయినా, గాంధీజీ వ్యక్తిత్వాన్ని ఎల్లరు గౌరవిస్తారు; ఆయన నీతి నిజాయితీలను, మన స్వాతంత్ర్యోద్యమంలో ఆయన నిర్వహించిన కీలకమైన పాత్రను ఎల్లరు హర్షిస్తారు; మానవుడు మానవుని పట్ల మానవుడుగా వ్యవహరించే ఒక సమసమాజ నిర్మాణానికి భారతదేశంలో ఆయన వేసిన పునాదులను పటిష్ఠం చేయాలని ఎల్లరు అంగీకరిస్తారు.

విద్రాణమై, నిస్తేజంగా వున్న భారత దేశంలో ఆయన రాజకీయ చైతన్యాన్ని రేకెత్తించారు; "బానిసత్వం మన ధర్మ" అనుకుంటూ నిర్జీవత్వంతోవున్న జాతిని ఆయన జాగరితం చేశారు. మట్టి నుంచి మహా వీరులను సృష్టించారు. సరికొత్త పద్ధతులపై స్వాతంత్ర్య సమరాన్ని ఆయన కొనసాగించారు. అందువల్లనే ఆయనను భారతీయులు "జాతిపిత" అని గౌరవించారు. అందువల్లనే దేశ దేశాలవారు ఆయనను మహాత్ముడని మన్నించారు. అందువల్లనే బుద్ధుడు, జీసస్‌ల కోవలో ఆయనను చేర్చారు.

ఒకప్పుడు సోవియెట్ రష్యా ఆయనను "బనియా బూర్జువా" అని నిందించకపోలేదు; ఒకనాడు కొన్ని కమ్యూనిస్టు రాజ్యాలు ఆయన ప్రతిపాదించిన ధర్మకర్తృత్వ సిద్ధాంతాన్ని అవహేళన చేయకపోలేదు.

కాని, గాంధీజీని ఒకప్పుడు నిందించిన కమ్యూనిస్టురాజ్యాలైనా తమ తప్పును తెలుసుకుని, ఆయన విశిష్టతను గుర్తించి, ఆ మహాపురుషుని పట్ల తమ గౌరవ ప్రపత్తులను ప్రకటించక తప్పలేదు. ఆయన శతజయంత్యుత్సవాలను ఈ దేశాల ప్రభుత్వాలు, ప్రజలు శ్రద్ధాసక్తులతో జరిపి ఎంతో కాలం కాలేదు.

కాని, దురదృష్టవశాత్తూ ప్రపంచ ప్రజాప్రాయాన్ని త్రోసి రాజంటున్న చైనా, దాని భక్తులైన సక్సలైట్లు మాత్రం గాంధీజీని గౌరవించడం లేదు. లేకపోతే, భారతదేశంలోని ప్రధాన నగరమైన కలకత్తాలో మొన్న ఒక సినిమా థియేటర్‌లో గాంధీజీ చిత్రం కనిపించినంతమాత్రాన కొందరు సక్సలైట్ విద్యార్థులు, యువకులు అవహేళన చేస్తారా? ఆయన చిత్రాలను చించివేస్తారా? ఆయన గ్రంథాలను తగలబెడతారా?

వీరికి మావోపై భక్తి గౌరవాలు వుండవచ్చు. అంతమాత్రంచేత వీరు గాంధీజీని నిరసించవలెనా? నిందించవలెనా? నికృష్టంగా ప్రవర్తించవలెనా?

కమ్యూనిస్టు, నాన్‌కమ్యూనిస్టు సిద్ధాంతాలతో నిమిత్తం లేకుండా యావత్ప్రపంచంలో కోటాను కోట్ల ప్రజానీకానికి గౌరవ భాజనుడైన ఈ భారతీయ మహాపురుషుని స్మృతిపట్ల ఇలా అవమానకరంగా వ్యవహరించడం భారతీయ సంప్రదాయానికే విరుద్ధం; ఇది భారతీయ జీవ స్రవంతికే ఎదురీత; భారత జాతీయతకే వ్యతిరేకం.

భారతదేశంపట్ల గౌరవం వున్నవారు, భారత జాతీయతపట్ల విశ్వాసం వున్నవారు తూర్పుమే కాక, మొత్తం భవ్య ప్రపంచమే ఈ అవాంఛనీయమైన–ఈ లక్షణరహితమైన–పోకడలను నిరసించగలరనడంలో మా కెలాంటి సందేహం లేదు.

శ్రీమతి ఇందిరా గాంధీ రాజకీయాలు

దేశాన్ని విభజించి పాలించే కార్యక్రమాన్ని శ్రీమతి ఇందిరా గాంధి చేపట్టింది. అధికారాన్ని సుస్థిరం చేసుకొనడానికి ఎన్నికల ప్రభుత్వ యంత్రాంగంలో పెరుగనివ్వకూడదు. అందుకనే పరిపాలనా దక్షులు శాశ్వతంగా అధికారాన్ని దత్తం చేసుకోవడానికి ఒకే స్థాయిలో ఇద్దరు ముగ్గురు వ్యక్తులను పెంచి వారికి స్వర్గాలు పెడుతూ వుంటారు. అప్పుడు ఆ విధంగా అవకాశవాద రాజకీయ నాయకత్వం మాదిరిగిన వ్యక్తి సుస్థిరంగా ప్రభుత్వస్థానిలో వుండగలరు.

ఈ రాజకీయ తంత్రంలోనే శేషుషీ దురంధరులైన బిస్మార్క్, గ్లాడ్‌స్టన్ మొదలైనవారే అవారు. వీరు చాలా పాత కాలపు నాయకులు. ప్రజాస్వామ్య యుగంలో కూడా దీనినే అనుసరించి, ప్రపంచంలో గణుతికెక్కిన రజ్యాధినేతలై ప్రయోజనం పొందారు. చర్చిల్, డిగాల్, స్టాలిన్, మావో, టిటో మొదలైనవారు ఈ కోవకు చెందినవారు. లెనిన్ తన జీవితకాలంలో కొంత ఉపేక్షభావాన్ని చూపాడు. ఎక్కడ దేశాలలో పెట్టుబడిదారులు విప్లవ వ్యతిరేక పాత్ర నిర్వహిస్తారని యం. యన్. రాయ్ ప్రతిపాదిస్తే, దానికి అంగీకారం లేకపోయినా కాలమే దాని సత్యాన్ని నిరూపించగలదని రాయ్ చేత ప్రత్యేకంగా ఒక ప్రణాళికను తయారుచేయించి అది రుజువు కాగా, అంతర్జాతీయ కమ్యూనిస్టు సభలో తన "థీసిస్"ను ఉపసంహరించుకున్నాడు.

కాని, ఆయన అనంతరం స్టాలిన్ యుగం అమానవీయముగానూ పరిణమించింది. వ్యతిరేక శక్తుల స్వస్తివాక్యం వాడబడింది. స్టాలిన్ నిరంకుశత్వంలో ప్రత్యామ్నాయధోరణికి చోటు లేకుండా పోయింది. మావో రాజ్యంలో ఇక చెప్పనే అవసరం లేదు. అది భూతల నరకమే. టిటో వృద్ధ కమ్యూనిస్టు నాయకుడు. స్టాలిన్‌తో పాటేండి కమ్యూనిస్టు మార్గాన్ని నవ్యరీతులలో నడిపిస్తున్న వ్యక్తి. ఆయన రాజ్యంలో కూడా సహనానికి సంపూర్ణంగా స్థానం లేదు. జిలాస్ అనే మహా రచయితను తన ప్రభుత్వాన్ని విమర్శించే గ్రంథం వ్రాశాడని నెలంతా నాడుగేళ్ళు కారాగారశిక్ష విధింపజేశాడు. తలదీయించే కార్యక్రమాన్ని ఈయన చేపట్టలేదు. కాని, జిలాస్ తన కార్యక్రమాన్ని సాగిస్తూనే వున్నాడు.

నెహ్రూ కూడా దీనికి అతీతుడు కాడు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ప్రథమదినాలలో బ్రిటిష్ ప్రభుత్వానికి తాబేదారుగా పనిచేశారనే అనుమానుల కొంపరిని ప్రభుత్వంలోకి తెచ్చాడు. వారికి దేశంలో పునాదులు లేవు. వారినెప్పుడైనా తొలగించవచ్చు. వారిలో చాలామంది అసేపథంగా తొలగిపోయారు.

తన అధికారానికి ప్రమాదం వస్తుందని భావించి కాబినెట్ ప్రణాళిక అనేదాన్ని తెచ్చి దాన్ని ఉపయోగించి కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారానికి పోటీ పడేవారని కొందరిని పదవీచ్యుతులను చేశారు.

గుల్జారీలాల్ నందా ప్రధానిత్వానికి బాగా పోటీ వడాలని చూశాడు. నెహ్రూకు భువనేశ్వర్‌లో జబ్బు చేసిన దగ్గర నుంచి ఈ తాత్రయం ఎక్కువైంది. ఇందిరా గాంధి ఈ వరంగంలో అందెవేసిన చెయ్యిగా రూపొందింది. తన అధికార సుస్థిరత్వానికి కాంగ్రెసును రెండుగా చీల్చింది. శాస్త్రాలికంగా ఇది

శ్రీ మేకా చక్రపాణి

అమెకు ఉపయోగపడినట్టు కన్పించవచ్చు. కాని ఇది ఉపయోగపడదు. నెహ్రూ ప్రధాని పదవికి పోటీ పడే వారిని విభజించి పాలించాడు. కాని తన వార్షిని సర్వనాశనం చేయలేదు. తొండరిపాటు నిర్ణయాన్ని ఎప్పుడూ తీసుకోలేదు.

రాజీన్‌బాబు ప్రెసిడెంట్ పదవికి పోటీచేసి నప్పుడు నెహ్రూకు ఇష్టంలేదు. డాక్టర్ రాధాకృష్ణన్‌ను తేవాలని ప్రయత్నించారు. కథ అడ్డం తిరిగేసరికి పాత్ర క్రమశిక్షణకు లొంగిపోయాడు.

ఈ విధంగా ఇందిరా గాంధి పార్టీని చీల్చినందువల్ల పార్టీలో క్రమశిక్షణ పోయింది. "అంతరాత్మ ప్రబోధం" ఎక్కువైంది. తన నాయకత్వంలో వున్న కాంగ్రెసులోనే అది ద్విగుణీకృతమైంది. రాజ్యసభ ఎన్నికలలో అది ఎన్నుదలైంది. కొత్త కాంగ్రెసు బొంబాయిలో గోరేకు మద్దతు ఇస్తే, ఆయన గెలిచిన మెజారిటీలోనే ఇందిరా గాంధి సోషలిస్టు కాదని విమర్శించాడు. మహారాష్ట్రలో మనలం పుట్టింది. దీంతో జవాన్ పునాదులు కదిలాయి. ప్రధానిత్వానికి పోటీపడే పెద్దలలో ఈయన ఒకడు. ఈయన పాత్ర ఢిల్లీలో 'డాన్‌క్విక్సెట్' పాత్రగా తయారయింది. కాంగ్రెసును చీల్చడంతో ప్రధానిత్వానికి పోటీపడే మొరార్జీ దేశాయ్ దారి విరగడయింది. పాటిల్, మొరార్జీ, కామరాజ్‌లు ఎన్నటికైనా తనకు ప్రమాదమని యోచించి కాంగ్రెసును తన స్వార్థం కోసం విభజించి, వారు తిరోగమనవాదులని దూషించి వారిని దూరం చేసింది.

ఆమె ఎన్నికప్పుడు ఈ విషయంలో జాగ్రత్తగా ఎత్తులు వేస్తున్నది. బంగరూరు తరువాత మొరార్జీని ప్రభుత్వం నుంచి తీసివేసింది. నెహ్రూ పటేల్ మరణానంతరం ఉన్న ప్రధానిత్వానికి స్వస్తి పాడకం పాడినట్లే. ఉన్న ప్రధాని పదవిని మర్యాద అనంతరం రద్దు చేసింది. జగజీవన్‌రామ్ అనే వస్తుందని అడ్డులు దాని అశాభంగం పొందాడు. ఆయనకు గల "ఇన్‌కమ్‌టాక్సు ఉపంతం" అనునకు అడ్డు అని ఆయన ఊహించలేదు. శాస్త్రాలికంగా శ్రీమతి గాంధి ఆయన బలాన్ని వాడుటం టుందని తెలుసుకోలేకపోవడం లోపమే. సంక్షేమవరేణ్యని ఓడించే విషయంలో, కాంగ్రెసును చీల్చే విషయంలో ఈయన ప్రధాన పాత్ర వహించాడు. ఈయనతో పాటు శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, శ్రీ సుబ్రహ్మణ్యం వంతపాడారు. తన ప్రాధాన్యతను మితిమించి లెక్క వేసుకున్నారు శ్రీ సుబ్రహ్మణ్యం రాజ్యసభ ఎన్నికలలోపోటీచేసి కేంద్రంలో మంత్రిని కాగలనని ఆశించి, ఓడిపోయి శృంగభంగం పొందాడు. జవాన్ నామమాత్రపు హోం మంత్రిగానే ఢిల్లీలో వుంటున్నాడు. డి. పి. మిశ్రా, కమలాపతి త్రిపాఠీలకు కూడా ఈ గతే పడుతుంది. శ్రీమతి గాంధి "పల్నాటి నాగమ్మ" వలె ఢిల్లీలో ఎత్తులు వేస్తున్నది. ఒక్కొక్కరి ప్రతిభను క్రమేపి తగ్గించి వారు ఎప్పుడు కదిలినా మెదిలినా వారికి స్వస్తివాక్యం పాడడానికి సిద్ధంగా వున్నది.

బ్యాంకులు జాతీయం చేసిన మొదటి రోజులలో ఎక్కడ చూచినా ఆమెను పొగడండలే. రామరాజు వాస్తవం బయటపడుతున్నది. శాస్త్రాలిక అవసరం కోసం జాతీయమేకాని తన విశ్వాసంకోసం జాతీయం చేయడం కాదు. బెంగాల్‌లో మార్క్సిస్టు పార్టీ ఏకసంతో తనకు దెబ్బతగిలింది. ఒరిస్సాలో కొత్త కాంగ్రెసు బద్దలయింది. రాజ్యసభకు పోటీచేసిన కొత్త కాంగ్రెసు అభ్యర్థి ని ప్రతిపాదించినవారే ఆయనకు ఓటుచేయలేదు. కీలక పట్నాయక్ కొత్త కాంగ్రెసు నుంచి వైదొలగాడు. ఒరిస్సా ప్రభుత్వాన్ని ఎదిగొట లేకపోగా ఒరిస్సాలో కొత్త కాంగ్రెసుకు శృంగభంగమైనది. ఆంధ్రలో బ్రహ్మానందరెడ్డి ధీమా వదిలింది. తనకు సంపూర్తి బలముండి కూడా ముఖ్యమైన ఒక కాంగ్రెసు నాయకుడు ఓడిపోయాడు. తన పార్టీ నుంచి 21 మంది ఎం. యల్.ఎలు పోయారు. పంజాబులో, లుధియానాలో, మహారాష్ట్రలో, కాశ్మీర్‌లో, మధ్యప్రదేశ్‌లో కొత్త కాంగ్రెసుకు చుక్కెదురుగా వుంది. కేరళలో ఎన్నికల సంబరమంగా వుంది. ఈ అవ్యవస్థతో కాంగ్రెసును చీల్చిన ఫలితంగా ఇందిరా గాంధి అధికారం నుంచి ఎప్పుడైనా పోవచ్చు.

విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ

ఫలించిన ముఖ్యమంత్రి జోస్యం

శ్రీకాకుళం, ఏప్రిల్ 17—"దేవుడు చేటు చేస్తే, వైజాగ్ ఉక్కు కర్మాగారం ప్రకటన ఈ నెలలోనే రావచ్చు" అని మొన్న బొబ్బిలిలో జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సూచించారు.

బొబ్బిలికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రాక సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ప్రజలు అసంఖ్యాకంగా హాజరయారు.

బొబ్బిలి సభలో మంచినీళ్ళ ఎద్దడి గురించిన ఆక్రందనలు పినబడినాయి. మంచినీటి పథకాన్ని ఆమోదించవలెనని, నీళ్ళారామరంగ సాగరాన్ని బాగుచేయించవలెనని, చెరువుల మరమ్మతుకు ఉత్తర్వులివ్వవలెనని సన్మానపత్రాలలోను ప్రసంగాలలోను వలపుపు వ్యక్తులు ముఖ్యమంత్రిని కోరారు.

ముఖ్యమంత్రి బొబ్బిలి బహిరంగసభలో సాంఘిక పురోగతికి శ్రీమతి ఇందిరా గాంధి ప్రభుత్వం కావిస్తున్న సహాయాన్ని బలపరచవలెనని కోరారు.

తాను ముఖ్యంగా వచ్చినది ప్రధానికాని, జగజీవన్‌రాం కాని సూచించిన మార్గాన్ని ప్రజలు బలపరుస్తున్నారా లేదా తెలుసుకొనేందుకేనని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యం అంటే విప్లవవిడీతనం కాదని, పటిష్ఠమైన నాయకత్వం అని ముఖ్యమంత్రి అభివర్ణించారు.

"సోషలిజం అంటే నిష్పత్తిలో న్యాయంగా సంపదను పంచుకోవడం, అనుభవించడం" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి నిర్వచించారు.

బాపట్లలో విద్యార్థి ఆత్మహత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, ఏప్రిల్ 17—శంకర విద్యాలయమనే వేదపాఠశాల ప్రధానాచార్యులు శ్రీ పొదిలి వల్యనారాయణావధాని పుత్రుడు బాపట్ల రైలు స్టేషన్ వద్ద గుడ్సు రైలుకింద తలదూర్చి ప్రాణాలు కోల్పోయాడు.

20 సంవత్సరాలు వయస్సుగల ఈ యువకుడు స్థానిక ఆర్ట్సు కళాశాలలో బి. ఏ. రెండు సంవత్సరం చదువుతూ 14 వ తేదీన ప్రారంభమయిన పబ్లిక్ పరీక్షలలో మొదటి రోజున కాపీచేయ ప్రయత్నించగా పర్యవేక్షకుడు పట్టుకొని ప్రిన్సిపాల్‌కు తెలియజేశాడని, అందుపై గతంలో ఇలాంటి ఒడుదుడుకులకు అలవాటులేని వాడు కావడంచేత అధికారులు దుర్య తీసుకుంటారని భయపడి 15వ తేదీ సాయంత్రం ఈ దుర్యకు పూనుకున్నాడని. ఆ రోజు ఉదయం కొంత మంది అధ్యాపకులను కలుసుకోగా వారంతా అతనికి ధైర్యం చెప్పారని, అయినా ఇందుకు పూనుకొన్నాడని తెలియవచ్చినది.

అనేకమంది ప్రముఖులు, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అతని తల్లిదండ్రులను పరామర్శించి వెళ్ళారు.

హరియానా స్టేట్ లాటరీలో మూడు లక్షల విలువైన మొదటి బహుమతి

ఇద్దరు కలకత్తా దుకాణదారులకు లభించినట్టు తండిషన్ వార్త

ఖండసారి చక్కెరపై అమ్మకం పన్ను

పరిశ్రమను మరింతగా క్షీణింపజేస్తుందని శ్రీ జె.వి.కె. రాజు వివరణ

అనకాపల్లి, ఏప్రిల్ 17— ఆంధ్రప్రదేశ్ ఖండసారి చక్కెర ఉత్పత్తి దారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జె. వి. కె. రాజు ఒక ప్రకటన చేస్తూ ఇలా పేర్కొన్నారు:

"వ్యవసాయ ప్రాతిపదిక గల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడుతున్న ఈ చిన్నతరహా పరిశ్రమ (ఖండసారి చక్కెర పరిశ్రమ)పట్ల ప్రభుత్వం ఎట్టి అవకతవకలకూ ఎతి స్థాయిలో అవాంతరాలు కలుగజేస్తున్నది.

పలు పులు వ్యవసాయదారులు, పని లేకుండా వున్న లక్షలాది వ్యవసాయ కార్మికులు ఈ పరిశ్రమవల్ల లాభం పొందడం జరిగింది.

ఈ పరిశ్రమ లేనట్టయితే చెరకును ప్రతిఫలమివ్వని బెల్లం ఉత్పత్తికి తరలించే వారే.

వ్యాక్యూమ్ పాన్ పంచదార పై అమ్మకం పన్ను విధించనప్పటికి ఖండసారి చక్కెరపై ఈ పన్ను విధించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తెస్తున్నది.

ఈ ప్రతిపాదనను ఆమోదించినట్టయితే అమ్మకం పన్నుతోపాటు అవినీతి కూడా కలసి ఖండసారి పరిశ్రమ పరిస్థితి మరింతగా క్షీణిస్తుంది.

దాదాపు యాభై వేలు ఖరీదుచేసే ఐదు పులుసుగాలిచే ఆటోమాటిక్ బిడ్డీలను నిర్మించాలని ఆదేశించారు. అయితే మొత్తం భవనాలు, యంత్రాలు, మోటార్లు, టాన్స్ పార్మర్లకు దాదాపు అయిదు లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. కాగా అధిక వ్యయమయ్యే ఆటోమాటిక్ బిడ్డీల నిర్మాణం అనావశ్యమైన విషయం.

ఈ సమస్యలపై చర్చించడానికి ఈ నెల 19 న విజయవాడలో ఈ అసోసియేషన్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం జరుగుతుంది."

క్రైస్తవుని పవిత్ర జీవన విశిష్టత

విజయవాడ సభలో మత గురువుల వివరణ

విజయవాడ, ఏప్రిల్ 17— "క్రైస్తవుడు మరణంలో ప్రాణాన్ని, బలహీనతలో బలాని, ఓటమిలో గెలుపును, పేదరికంలో సంపదను చూడగల శక్తి పొందినవాడు,'అని హాంకాంగ్‌కు చెందిన రెవరెండ్ ఫిలిప్‌చెంగ్ మొన్న ఇక్కడి ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ మహాసభలలో అభివర్ణించారు.

మహార్పణి డైరెక్టరు రెవరెండ్ సాల్మన్ రాజు సభకు అధ్యక్షత వహించారు.

రెవరెండ్ వి. మాసిలామణి మాట్లాడుతూ నేడు లోకం "అత్మీయ పేదరికం" లేక "అత్మీయలేమి" అనే జబ్బుతో బాధపడుతున్నదన్నాడు.

మేజర్ యన్నం సామ్యుయేల్ క్రైస్తవులకు ఆయుధాలు కత్తులు. కటారులు అవసరంలేదని; విశ్వాసం, శ్రమ, ప్రేమ అని అభివర్ణించారు.

ఆంధ్ర క్రైస్తవ మహాసభలకు మొన్న కృష్ణానదీ తీరాన వేసిన ఎందిళ్ళలో కృష్ణా, గోదావరి విజన్ రైట్ రెవరెండ్ ఎస్. ఓ. ఆనందరావు సామ్యుయేల్ ప్రారంభోత్సవం చేస్తూ, మానవకళ్యాణాన్ని ఆకాంక్షించేవారు ఈ మహాసభలలో క్రీస్తువద్ద చేరి, తమ సమస్యలకు జవాబులను పొందవలెనని విజ్ఞప్తి చేశారు.

ప్రారంభసభకు శ్రీ టి.జాన్‌రత్నం అధ్యక్షతవహించారు.

శ్రీకాకుళంలో పట్టు పరిశ్రమ కేంద్రం

రాష్ట్ర మంత్రి శ్రీ భగవంతరావు ప్రారంభోత్సవం

శ్రీకాకుళం, ఏప్రిల్ 17— 28 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన పట్టు పరిశ్రమ కేంద్రానికి చేనేత శాఖ మంత్రి శ్రీ ఎ. భగవంతరావు నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ కేంద్రంలో పట్టు ఉత్పత్తిచేసి, అరకులోయ ప్రాంతంలోని గిరిజనులకు ఆ పట్టును ఉచితంగా సప్లయి చేస్తారు.

గిరిజనులు ఉత్పత్తిచేసే పట్టుకు ఎక్కువ ధర చెల్లించడం ద్వారా పట్టుపురుగుల పెంపకం వారికి లాభదాయకంగా ఉండే విధంగా చేనేత శాఖాధికారులు చూస్తారని మంత్రి చెప్పారు.

ఇతర వ్యాపార వంటలకు యిచ్చినట్టుగానే మల్బరీ చెట్ల పెంపకానికి గిరిజనులకు ఎరువుల రూపంలో అయిదు వందల రూపాయల వరకు ఋణాలు పొందడానికి వీలుగా పథకం రూపొందించాలని కూడా ఆయన చెప్పారు.

అటవీశాఖాధికారులు అటవీ భూములలో మల్బరీ చెట్లు పెంచి పట్టు పురుగులు పెంచడానికి గిరిజనులు వాటిని ఉచితంగా తెచ్చుకోడానికి అనుమతి యివ్వాలని శ్రీ భగవంతరావు సూచించారు.

హోం మంత్రి శ్రీ జలగం వెంగళరావు హైదరాబాద్‌లో విజిలెన్స్ ఆఫీసర్ల సమావేశంలో ప్రసంగిస్తున్నప్పటి చిత్రం. ఎడమ చివర విజిలెన్స్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. గురునాథరావును, ఆయన ప్రక్క మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డిని చూడవచ్చు

కేశనపల్లికి నలుగురు మంత్రుల రాక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజోలు, ఏప్రిల్ 17— మొన్న కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి, రాష్ట్ర మంత్రులు శ్రీ కోట రామస్వామి, శ్రీ రుద్రరాజు రామలింగరాజు, శ్రీ కాకాని వెంకటరత్నం, శేషవల్లి రాగా, వారికి పథలో సర్పంచ్ శ్రీ యనమల బాపిరాజు సన్మానపత్రాలను సమర్పించారు.

శంకరగుప్తం డ్రెయిన్‌పై నిర్మించిన వంతెనకు పెందాయతీరావు శాఖ మంత్రి శ్రీ కోట రామస్వామి, విద్యుచ్ఛక్తి ప్రసారాలకి దేవాదాయ శాఖ మంత్రి శ్రీ రామలింగరాజు ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి, గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన, కుటుంబ నియంత్రణ ఉపకేంద్ర భవనానికి ప్రారంభోత్సవం మంత్రులు శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ బి. ఎస్. మూర్తి జరిపారు.

మహారాష్ట్ర ఉత్సవాల రద్దు

సరిహద్దు వివాదంపట్ల కేంద్రం వైఖరికి నిరసనగా

బొంబాయి, ఏప్రిల్ 17— మే నెల ఒకటవ తేదీ నుంచి జరగవలసిన మహారాష్ట్ర దినమ వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమాలను రద్దు చేయడానికి నిశ్చయించినట్టు నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ ప్రకటించాడు.

మైసూరుతోగల సరిహద్దు వివాదాన్ని మే ఒకటవ తేదీలోగా పరిష్కరించడంలో కేంద్రం విఫలం కావడంపట్ల రాష్ట్రప్రభుత్వం నిరసన ప్రకటించడానికి ఉత్సవాలను రద్దు చేస్తున్నట్టు ఆయన తెలియజేశారు.

విజయవాడ రైల్వే మార్షలింగ్ యార్డు

బోరు సభ్యుడు శ్రీ టి. ఎస్. ధార్ సందర్శన

("ఆంధ్రజ్యోతి" పత్రికావిధి)

విజయవాడ, ఏప్రిల్ 17— రైల్వే సిబ్బందికి జీతాలను పెంపు చేయడం వల్ల నిర్వహణ వ్యయం పెరుగడం వల్ల రవాణా చేసే వస్తువులపై రేట్లను పెంచడం అన్నదానిని రైల్వేబోర్డు కమర్షియల్ శాఖకు చెందిన అదనపు సభ్యుడు శ్రీ టి. ఎస్. ధార్ నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

పెంపుచేసిన రేట్లు సరకులను రవాణా చేసేవారికాని, వాటిని వినియోగించేవారిని అంతగా దాహించేవిగా లేవని అన్నారు.

అరటి ఎండు ఎగుమతిచేసే రేట్లపై పునరాలోచన అడుపవలసినదిగా తమకు నివేదికలు చేరాయని, ఆ విషయంలో త్వరలో ఒక నిర్ణయానికి రాగలమని అన్నారు.

మూడవ తరగతి ప్రయాణీకుల సౌకర్యాల విషయం ప్రస్తావించి, దీనివిషయమై తగు చర్యలు గైకొంటున్నామని అన్నారు. జనతా ఎక్స్‌ప్రెసుకు మరికొన్ని మూడవ తరగతి పెట్టెలను తగిలించడం విషయం ప్రస్తావించి, డీజిల్ ఇంజన్లు సరఫరా అవగానే ఎక్కువ పెట్టెలను తగిలించి తగుసౌకర్యాలను కలుగచేయగలమని అన్నారు.

కొన్ని ప్యాసింజరు రైళ్లు దీపాలు లేకుండానే నడుస్తున్నాయనే విషయాన్ని అంగీకరించి, విద్యుత్ బల్బుల కొరతవల్ల ఆయా పెట్టెలలో బల్బులను తగిలించుటకు వీలుకలుగలేదని అన్నారు.

రైళ్లలో ప్రయాణీకుల రద్దీని తగ్గించే విషయం ప్రస్తావిస్తూ బస్సులతో రైలు పోటీ పడడం వల్ల అంతగా ప్రయోజనం లేదని అన్నాడు.

ఇటీవల రైల్వేశాఖ మంత్రి మూడవ తరగతిలో ప్రయాణం చేసి వారి కష్టనిష్టురాలను తెలుసుకున్న విషయం శ్రీ ధార్ దృష్టికి తేగా మూడవ తరగతిలో ప్రయాణీకుల రద్దీ అధికంగా వున్నదనే విషయం రైల్వే అధికారులకు కూడా తెలుసునని, అయినా రద్దీని నివారించడానికి ప్రయత్నిస్తున్నామని అన్నాడు.

మూడవ తరగతి రైలు పెట్టెల ఉత్పత్తి అధికమైననాడే ప్రయాణీకుల రద్దీ అరికట్టడం సాధ్యపడగలదని అన్నాడు.

తక్కువ దూర ప్రాంతాలలో డీజిల్ కార్లను నడిపే ప్రతిపాదనను పరిమించుకొన్నామని, సర్నాపురం నుంచి తునిపోయే డీజిల్ కారును ఈనెల ప్రారంభదినంనుంచి స్టీమ్ రైలుగా మార్చడం జరిగిందని విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఆర్. శ్రీనివాసన్ తెలియజేశారు.

శ్రీ ధార్ నిన్న ఇక్కడకు వచ్చారు. నేటి ఉదయం తాడేపల్లి ట్రాన్సిపెంటు యార్డును, విజయవాడ రైల్వే స్టేషన్, మార్షలింగ్ యార్డులను సందర్శించారు.

రిటైర్డ్ టీచర్లకు పెన్షన్ పెంపుదల వర్తింపుకై విజ్ఞప్తి

గుంటూరు, ఏప్రిల్ 17— మొన్న గుంటూరు మునిసిపల్ ఎలిమెంటరీ స్కూల్ టీచర్ల ప్రత్యేక మహాసభ శ్రీ కొత్తపల్లి శేషారామయ్య అధ్యక్షతన జరిగింది.

ప్రయివేటు మానేజిమెంటు ఎలిమెంటరీ స్కూళ్ళను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో వాటిలోని టీచర్లందరు ఫెన్షన్ కోడ్ వసువరించి రిటైర్ అయిన తరువాత గ్రాట్యుటీలను గవర్నమెంటు పెన్షన్ రేట్లను ప్రభుత్వోద్యోగులతో పాటు పొందడానికి హక్కు కలిగి వున్నందున, ఈ టీచర్లకు కూడా పెన్షన్ కోడ్ వసువరించి గ్రాడ్యుటీలను, పెన్షన్ రేట్లను వెంటనే మంజూరు చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

రిటైర్ అయిన ప్రభుత్వోద్యోగులకిస్తున్న పెన్షన్ లోని పెంపుదల ఏడి రూపాయలను రిటైర్ అయిన టీచర్లకు కూడా వెంటనే మంజూరు చేస్తూ వీటి బకాయిలను కూడా మంజూరు చేయించవలసిందిగా ప్రభుత్వానికి సూచించారు.

తమ హక్కులను సాధించుకోవడానికి శాలూకా, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సంఘాలను ఏర్పాటు చేయడానికి కూడా వీరు తీర్మానించారు.

"అసెంబ్లీకి మార్క్సిస్టులను తిరిగి ఎన్నుకోవద్దు"

పశ్చిమ బెంగాల్ ప్రజలకు శ్రీ అజయ్‌ముఖర్జీ విజ్ఞప్తి

బర్దాన్, ఏప్రిల్ 17— మార్క్సిస్టు కమ్యూనిస్టుల గురించి జాగ్రత్తగా ఉండవలసిందిగా, అసెంబ్లీకు వారిని తిరిగి ఎన్నుకోవలదని, బంగ్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అజయ్ ముఖర్జీ నిన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడి టౌన్ హాల్ మైదానంలో జరిగిన పెద్ద బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి పదవికి తన రాజీనామాను గల కారణాలను వివరించి, బర్కపంపటన పరిపాలనా వాతావరణం ఏమీ శాంతం సృష్టించిన మార్క్సిస్టులతో తిరిగి ఎన్నడూ కలవలేనని ఆయన చెప్పారు.

మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబసు హోం శాఖను తమ పార్టీ ప్రయోజనం కోసం ఉపయోగించుకున్నారని శ్రీ ముఖర్జీ ఆరోపించారు.

హరియానా అల్లర్లలో 32 లక్షల ఆస్తి నష్టం

రైల్వేశాఖ మంత్రి శ్రీ జి. ఎల్. నందా వెల్లడి

కర్నాల్, ఏప్రిల్ 17— దుంగలపై గత శుక్రవారం తీసుకోవలసినంత కలకత్తా, బొంబాయి ప్రాంతాలలోని అధికారులకు ఉత్తరువులు జారీచేసినట్టు రైల్వేశాఖ మంత్రి శ్రీ జి. ఎల్. నందా చెప్పారు.

కర్నాల్ జిల్లాలోని

ఆయుధ సహాయం కోసం అమెరికాను కంబోడియా అభ్యర్థన

వాషింగన్, ఏప్రిల్ 17— తమకు ఆయుధ సహాయం అందజేయవలసిందిగా కంబోడియా కొత్త ప్రభుత్వం అమెరికాను అభ్యర్థించింది. ఈ అభ్యర్థనను తాము పరిశీలిస్తున్నట్టు విదేశాంగ శాఖ ప్రతినిధి నిన్న చెప్పారు.

తమకు ఆయుధ సహాయం చేయవలసిందిగా కోరుతూ కంబోడియా కొత్త ప్రభుత్వం నామ్‌ఫెన్‌లోని అమెరికా దౌత్య ప్రతినిధికి లాయిడ్ రీవ్స్‌కు ఒక లేఖ అందచేసినట్టు విదేశాంగ శాఖ ప్రతినిధి రాబర్ట్ మెక్లోస్కీ చెప్పారు.

కంబోడియా అమెరికాను ఆయుధ సరికరాలు మాత్రమే కోరినట్టు పరిశీలకులు భావిస్తున్నారు.

ఆయుధ సహాయ కార్యక్రమం క్రింద 1955, 1963 మధ్యకాలంలో కంబోడియాకు అమెరికా 8.4 కోట్ల డాలర్ల విలువ గల ఆయుధ సహాయాన్ని అందజేసింది. అప్పుడు ఈ సహాయాన్ని నిలిపివేయవలసిందిగా ప్రిన్స్ నరోడమ్ సిహనౌక్ కోరారు.

రష్యా సూచన

న్యూయార్క్, ఏప్రిల్ 17 — ఇండో-చైనా ఉద్రిక్తత సమసింపుకు కొత్తగా జనీవా మహాసభ జరపడం ఒక్కటే పరిష్కార మార్గమని సమితిలోని సోవియెట్ ప్రతినిధి డాక్టర్ జాకబ్ మాలిక్ నిన్న ఇక్కడ పత్రికలవారికి చెప్పారు.

ఈ సమస్యపై ఇతర సమస్యలను గురించి డాక్టర్ మాలిక్ వివరించలేదు.

కంబోడియాలో పోరాటం

వాంఫెన్, ఏప్రిల్ 17— కంబోడియా రాష్ట్ర ముఖ్య పట్టణం టికావోపై కమ్యూనిస్టు దళాలు పెద్దఎత్తున దాడిచేశాయి. ఇది నాంఫెన్‌కు 40 మైళ్ళ దక్షిణంగా వున్నది.

ఈ పట్టణంలో వున్న 15 మంది సైన్యం పారిపోయి మరణించారు. మోర్టార్ కాల్పులవల్ల గవర్నర్ భవనం దెబ్బతిన్నది.

దాడావు ఎనిమిది గంటలపాటు జరిగిన దాడిలో కొద్దిమంది కంబోడియా సైనికులు గాయపడినారు. కమ్యూనిస్టులు దాలా మంది మరణించినట్టు వార్తలు వచ్చాయి.

ప్రిన్స్ సిహనౌక్ ప్రకటన

ప్రస్తుతం అధికారంలో వున్న ప్రభుత్వాన్ని కూలద్రోసిన తర్వాత తిరిగి అధికారంలోకి రావాలన్న ఉద్దేశం తనకు లేదని ప్రిన్స్ నరోడమ్ సిహనౌక్ నిన్న ఇక్కడి చెప్పారు.

ప్రస్తుత కంబోడియా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం జరపాలని తాను కృత నిశ్చయంతో వున్నట్టు ఆయన ఒక షష్టికా ప్రకటనలో పేర్కొన్నారు.

పెక్కు దేశాలలో రేడియో ప్రసారాల తగ్గింపు

అపోలో—13 తో సంబంధాలకు అంతరాయం లేకుండా నివారించడానికి చర్యలు

లండన్, ఏప్రిల్ 17— అపోలో-13 రోదసీ నౌకకు గ్రౌండ్‌కంట్రోల్‌కు మధ్య వార్తా సంబంధాలకు అంతరాయం కలగకుండా నిరోధించే నిమిత్తం బ్రిటన్ నిన్న పెక్కు రేడియో ప్రసారాలను నిలిపివేసింది.

అమెరికా విజ్ఞప్తిని పురస్కరించుకొని బ్రిటన్ ఈ చర్య గైకొన్నది.

ఇండియా సమ్మతి

అపోలో—13 రోదసీ నౌకకు, గ్రౌండ్ కంట్రోల్‌కు మధ్య వార్తా ప్రసారాలకు అంతరాయం కలగకుండా నిరోధించే నిమిత్తం రేడియో ప్రసారాలను నిలిపివేసింది.

ఈ మేరకు భారతప్రభుత్వం రేడియో అధికారులకు ఆదేశాలు పంపింది.

అపోలో-13 సిబ్బందికి రష్యన్ గగన విహారుల సందేశం

మాస్కో ఏప్రిల్ 17 — అపోలో—13 సిబ్బంది సురక్షితంగా భూమికి తిరిగి రావాలని తాము హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నట్టు సోవియెట్ అంతరిక్షయాత్రికులు నిన్న సమష్టిగా ఒక సందేశం పంపారు.

సోవియెట్ అంతరిక్ష యాత్రికుల తరఫున లాడిమీర్ షటలోవ్ ఈ సందేశంపై సంతకం చేశారు.

అమెరికన్ అంతరిక్ష యాత్రికులు దిగగలరని భావిస్తున్న ప్రాంతంవైపుకు వెళ్ళ[illegible]గా సోవియెట్ ప్రభుత్వం నిన్న [illegible] నౌకలను, హెలికాప్టర్ [illegible]లను పంపింది.

అంతరిక్ష యాత్రికులను కాపాడడానికి సర్వసన్నద్ధంగా వుంచవలసిందిగా ఆ ప్రాంతంలోని సోవియెట్ నౌకలకు ఆదేశాలు జారీచేశారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రార్థనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 — చిక్కులకు గురిఅయిన అంతరిక్ష యాత్రికులు సురక్షితంగా భూమికి తిరిగి రావాలని కోరుతూ ప్రపంచంలోని వివిధ దేశాలలో నిన్న ప్రార్థనలు జరిపారు.

సామాన్య మానవుడు కూడా అత్యంత ఆసక్తితో రేడియోలు వింటూ, తాజా సమాచారం కోసం వార్తా పత్రికలు, వార్తా సంస్థల కార్యాలయాలకు పోను చేస్తున్నారు.

లోకసభలో నిన్న ఒక సభ్యుడు అంతరిక్ష యాత్రికుల భద్రతకోసం ప్రార్థనలు జరిపారు.

సాంకేతిక విజ్ఞానం, మానవుని మేధ అంతరిక్ష యాత్రికులను సురక్షితంగా భూమికి తీసుకొని రాలేదన్న ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

దొంగ బంగారం వ్యాపారుల వంతా పట్టివేత

హైదరాబాద్‌లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17 బంగారు, వెండి, మొదలైన దొంగ సొమ్మును కొని వ్యాపారం చేస్తున్నారన్న ఆరోపణపై నగర వర్తకులలో ఒకరిని నగర నేర పరిశోధక శాఖవారు నిన్న అరెస్టు చేశారు.

ఇతనివద్ద నుంచి అతని ముద్దాయి, మరి ఇద్దరిని పోలీసులు అరెస్టుచేశారు.

రెండు రోజులక్రితం సనత్‌నగర్ పోలీసు స్టేషన్లలోని [illegible] నేరేడుమెట్‌లోవున్న తన [illegible]లో కొట్టుపై, వడాదులనుంచి రేడియో వేల రూపాయలు కొన్నట్టు బంగారు, వెండి నగలను, [illegible]ను కంపేనీ జేరంచేస్తూ పుండగా వర్తకుడిని అందిన నేర పరిశోధక శాఖ సిబ్బంది పట్టుకున్నారు. వగలను స్వాధీనపరచు కోగలిగారని పోలీసు ఉన్నతాధికారి ఒకరు తెలియజేశారు.

పోలీసులు దాడి చేస్తున్నారని ఆ వర్తకుడు మరి ముగ్గురు గట్టిగా అరవగా దుకాణం ప్రక్కలవున్న వీధులు [illegible]తో నిండిపోయి దాదాపు 50 మంది రాళ్ళతో పోలీసులపై దాడి చేశారు.

ఇజ్రాయెల్ విమానాలు నిన్న ఏప్రిల్ 16 వ తేదీ రాత్రి సూయజ్ కెనాల్ జోన్‌లోని ఈజిప్టు సైనిక స్థావరాలపై బాంబులు వేసినట్టు టెల్‌అవీవ్ వార్త.

మూడవసారికూడా కవల పిల్లలే!

రిచ్‌మండ్, ఏప్రిల్ 16— రిచ్‌మండ్‌కు చెందిన ఒక స్త్రీ కడచిన మంగళవారంనాడు మూడవసారి కూడా కవలపిల్లలనే కన్నది. మూడవ కాన్పులో ఇద్దరు ఆడపిల్లలు పుటారు.

ఇలా కవలలు పుట్టారన్న వార్త డాక్టర్లు చెప్పగానే 20 సంవత్సరాల ఆ తండ్రి "మరొకసారి ఇలా జరుగకూడదు" అన్నాడు.

"నేను చకితుడనైనాను" అని ఆ తండ్రి అన్నాడు.

ఇలా వరుసగా కవలలు పుట్టడం వైద్య శాస్త్రంలోనే అపూర్వమని ఆస్పత్రి డాక్టరు అన్నాడు.

"ఇటువంటిది నేనెన్నడు విన లేదు" అని వైద్యుడు వివరించాడు.

వంశధార సమస్యపై శ్రీ లచ్చన్న ప్రసంగం

శ్రీకాకుళం, ఏప్రిల్ 16

నిన్న వంశధార ప్రాజెక్టు శంకుస్థాపన సందర్భంగా స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ప్రసంగిస్తూ రిజర్వాయరు నిర్మిం చాలనే అభిప్రాయంవల్ల ప్రాజెక్టు నిర్మాణం అనేక సంవత్సరాలవాటు నిలిచి పోయిందని ఫిర్యాదు చేశారు.

నెరడిపద్ద శ్రీ సంజీవయ్య చేసిన శంకుస్థాపన సమయం ప్రస్తావించి అక్కడ పదుమూడు లక్షల రూపాయలు వ్యయం చేశారని చెప్పారు. అంత వ్యయం చేసిన తరువాత అక్కడ కార్యక్రమం నిలిపివేయడంతో, ప్రభుత్వం ఉద్దేశాలవల్ల సహజంగా ప్రజలలో అనుమానాలు కలిగాయని ఆయన చెప్పారు.

మాజీ శాసనసభ్యుడు శ్రీ లక్ష్మణదాసు మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాజెక్టును రాజకీయ వివాదంగా తయారు చేశారని ఆరోపించారు.

శాసన సభ్యుడు శ్రీ టి. పాపారావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. రాజగోపాలరావు, పరిషత్ అధ్యక్షుడు శ్రీ పి.వై. శాస్త్రికూడా ఆ సభలో ప్రసంగించారు.

భారీ వర్షం

శంకుస్థాపన మహోత్సవం జరిగిన గొట్టపద్ద అకస్మాత్తుగా నిన్న భారీవర్షం కురిసింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ సిద్ధారెడ్డి తమ ప్రసంగాలలో వర్షం కురవడాన్ని ప్రస్తావించి అది భగవంతుని ఆశీర్వాదం అని చెప్పారు. గొట్ల వద్దచేరిన వేలాది ప్రజలు వర్షంలో తడవకుండా గంటసేపు కదలక కూర్చుని సభకు హాజరయ్యారు. ప్రసంగాలు విన్నారు.

సభ జరుగుతూ ఉండగా పెక్కుమంది స్త్రీలు, ముఖ్యమంత్రి "దర్శనం" కావాలని కోరారు. అందుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ సిద్ధారెడ్డి వెంటనే అంగీకరించారు. శ్రీ లచ్చన్న ప్రసంగిస్తూ వుండగా వారు వేదికమీద నుంచి కిందికిదిగి, పెండాల్ వెలుపల చేరిన స్త్రీలకు దర్శనమిచ్చారు. బ్యారేజ్ నిర్మాణం వల్ల తమ గ్రామాలు మునిగిపోకుండా చూడవలసిందని వారు కోరినట్టు ముఖ్యమంత్రి తరువాత చెప్పారు.

భద్రాచలం గుడి స్థితిగతులు

దేవాలయ మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 17- భద్రాచలంలో జరిగిన శ్రీ సీతారామ కల్యాణోత్సవాలకు లక్షమందికిపైగా హాజరైనట్టు దేవాదాయ మంత్రి శ్రీ రామలింగరాజు నేడు ప్రకటించారు.

పరిపాలనలోవున్న అధికారులకు సత్రం గదులను కేటాయించిన విషయం గురించి ప్రస్తావిస్తూ పరిపాలనలోవున్న ఏ అధికారుడు గదిని కేటాయించరాదని, కేవలం యాత్రికులకు మాత్రమే ఇవ్వాలని ఆయన చెప్పారు.

ఈ విషయంలో ఉత్తరువును తప్పు వ్యవహరిస్తే, ముఖ్యంగా శ్రీరామనవమి, వైకుంఠ ఏకాదశి వంటి ఉత్సవాలలో తీవ్ర చర్యలు గైకొంటామని మంత్రి చెప్పారు.

సత్రాలు, కాటేజీల కొరత ఎక్కువగా వున్నదని దేవాదాయ మంత్రి అన్నారు.

తిరుపతిలో వెంటనే కాటేజీలను నిర్మించడానికి ఉదారులైనవారు ముందుకు రావాలని శ్రీ రామలింగరాజు విజ్ఞప్తి చేశారు.

వాహనాల సంగతి మాట్లాడుతూ వాటిని అధ్వాన్నస్థితిలో చూడడం విచారకరంగా వున్నదని ఆయన పేర్కొన్నారు.

వాహనాలు వంద సంవత్సరాల పూర్వానివని, వాటిని పునర్నిర్మించవలసిన అవసరం వున్నదని ఆయన చెప్పారు.

రెండు సంవత్సరాల క్రితం మూర్జీ శంకుస్థాపన చేసిన చిత్రకూట మంటపం గురించి మాట్లాడుతూ రెండున్నర లక్షల రూపాయలు వ్యయంచేసి చెక్కిన స్థూపాలను అప్పగించవలసిందని ఉత్తర్వులు జారీ చేయబడినట్టు ప్రకటించారు.

కడచిన సంవత్సరం భూకంపంవల్ల దెబ్బతిన్న వర్ణాల బాగుచేతకు లక్ష రూపాయలు మంజూరు చేసినట్టు తెలియజేశారు.

హైదరాబాద్‌లో కాశీనాథుని నాగేశ్వరరావు వర్ధంతి సభ

హైదరాబాద్, ఏప్రిల్ 17— శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు 32 వ వర్ధంతి సభ శాసనమండలి చైర్మన్ శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షతన ఇక్కడి ఆంధ్ర పత్రిక కార్యాలయంలో రేపు సాయంత్రం 5—30 గంటలకు జరుగుతుంది.

హోం మంత్రి శ్రీ జె. వెంగళరావు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ప్రసంగిస్తారు.

'మన ప్రసార సంస్థలపై విదేశస్థుల ప్రభావం తగదు'

ప్రథమ 'జాతీయ టెలివిజన్ మహాసభ'ను ప్రారంభిస్తూ రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16—

భారతదేశ ప్రసార సంస్థలను (రేడియో, టెలివిజన్) విదేశస్థుల, విదేశ సంస్థల జోక్యం నుంచి, ప్రభావంనుంచి తప్పించి, వాటి స్వేచ్ఛను కాపాడాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ ప్రప్రథమ జాతీయ టెలివిజన్ మహాసభను ప్రారంభిస్తూ చెప్పారు.

ఈ మహాసభను దేశంలోని వాణిజ్య ప్రకటనదార్ల జాతీయ సంస్థయైన "ఇండియన్ సొసైటీ ఆఫ్ అడ్వర్టయిజర్స్" ఏర్పాటు చేసింది.

ఈ సభను ప్రారంభించిన శ్రీ గిరి, రేడియో, టెలివిజన్ ప్రసార సాధనాలు పూర్తిగా మన దేశం కంట్రోల్‌లోనే వుండాలని అన్నారు.

ఈ మహాసభకు 400 మంది భారత, విదేశ ప్రతినిధులు హాజరవుతున్నారు. మహాసభ మూడు రోజులు సాగుతుంది.

ప్రధానమంత్రి సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16— "టెలివిజన్ అనేది కేవలం ఆనందాని కొక సాధనం మాత్రమే కాదు, అది జ్ఞాన సముపార్జనా సాధనంకూడా" అని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి జాతీయ టెలివిజన్ మహాసభకు సందేశం పంపుతూ చెప్పారు.

గుంటూరు పోస్ట్-గ్రాడ్యుయేట్ కేంద్రం పురోభివృద్ధి

డాక్టర్ కొఠారి ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 16 — ఈ రోజు సాయంత్రం గుంటూరు పురపాలక సంఘం ఇచ్చిన పౌరసన్మానానికి డాక్టర్ కొఠారి ప్రత్యుత్తరమిస్తూ జాతీయ పునర్నిర్మాణానికి విద్య ప్రధాన సోపానమని జాతి పురోగతికు ముఖ్యమైన విద్య ఈనాడు మొత్తం జాతి సమగ్రతకు ప్రతిబింబంగా మారిందన్నారు:

అయితే, విద్యావ్యాప్తికి జాతీయాదాయంలో మూడవ భాగం మాత్రమే ఖర్చు పెడుతున్నామన్నారు.

మన సర్వశక్తులను కేంద్రీకరించి ఆదాయంలో ఎక్కువ భాగం విద్యపై వ్యయం చేయవలసిన అవశ్యకత ఎంతైనా వున్నదని, లేకపోతే దేశం ఉన్నత స్థితికిదోదని శ్రీ కొఠారి అన్నారు.

మన పాఠ్య ప్రణాళికలు జాతి అవసరాలకు, ఆశయాలకు అనుగుణంగా వుండడం లేదని పేర్కొన్నారు.

ఏ విద్యా సంస్థలు విద్యార్థుల సమస్యలను జాతీయుడంగా పరిష్కరిస్తేనే అవి ఉత్తమ విద్యా కేంద్రాలని చెప్పవచ్చును.

గుంటూరు సాంస్కృతిక కేంద్రం, పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలలో అధ్యాపకులు, విద్యార్థులు కట్టవడి అభివృద్ధికి కృషి చేయడం ముదావహమని. అందుకు ప్రజలు కూడా తోడ్పడాలని ఆయన సూచించారు.

శాసనసభ్యులు, మున్సిపల్ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య సన్మాన పత్రం సమర్పిస్తూ, 53 కళాశాలలు వున్న మూడు జిల్లాల ప్రజల చిరకాల వాంఛ ఫలితంగా పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్ తొమ్మిది శాఖలతో ప్రారంభింపబడిందన్నారు.

ఎస్డీ తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ కె. సచ్చిదానందమూర్తి నేతృత్వంలో సమర్థులైన అధ్యాపకులు, క్రమశిక్షణగల విద్యార్థులు సత్ప్రవర్తనలను సాధించారని శ్రీ హనుమయ్య చెప్పారు.

అయితే, ఈ కేంద్రంలో చాల కొరత లున్నాయని పేర్కొన్నారు.

సంస్కరించిన భవనంగాని ప్రయోగశాలలుకాని లేవని పేర్కొన్నారు.

ప్రత్యేకదృష్టితో ప్రభుత్వం వీటి అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

వైస్ చైర్మన్ శ్రీ బి. కోటేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

శ్రీ జాగర్లమూడి, శ్రీ జూపూడి యజ్ఞనారాయణ, డాక్టర్ సనాతివరావు, శ్రీ కె. సత్యనారాయణమూర్తి, శ్రీ వై. ఎస్. ఎల్. చంద్రన్, జి. ఎల్ ఎన్. శ్రీ ఇమన్, శ్రీమతి రత్నావళి ప్రభృతులు హాజరైనారు.

మహాజన్ సిఫారసుల అమలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16— మహారాష్ట్ర, మైసూర్ సరిహద్దు సమస్యను తిరుగతోడి పరిష్కరించడానికి మహాజన్ కమిటీ సిఫారసులను అమలు పరచ యత్నించితే రాష్ట్ర సమగ్ర స్వరూపంపై తీవ్ర దుష్పరిణామాలు ఏర్పడతాయని ప్రణాళిక మంత్రి 32 మంది ప్రతినిధులగల మైసూర్ ప్రతినిధివర్గం నేడు తెలియజేసింది.

పూనా, ఏప్రిల్ 16— నేటి రాత్రి 8 గంటల 17 నిమిషాలకు మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని కోయనానగర్, ఎటాన్ ప్రాంతాలలో భూమి కంపించింది. ఎలాటి నష్టమూ వాటిల్లలేదు.

మందుల ధరలు 25 శాతం తగ్గింపుకు పారిశ్రామికులచొరవ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 — అత్యవసర మందుల వినిమయ ధరలను తగ్గించేందుకు, మందుల తయారీ నిబంధనలకు సంబంధించిన వివరమైన పథకాన్ని కేంద్ర మంత్రి వర్గం నేడు ఆమోదించింది.

ఈ వారం మొదట్లో లోకసభలో ప్రెట్రోలియం రసాయన పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ త్రిగుణసేన్ సూచించిన దానికి అనుగుణంగానే స్థూలంగా ఈ ధరల తగ్గింపు వుంటుంది.

ప్రభుత్వం జరిపిన చర్చలలో మందుల పరిశ్రమవారిచే ధరలను 23-25 శాతం తగ్గించడానికి ముందుకు వచ్చారు.

మందుల ధర వరలను పరిశీలించిన టాస్క్ కమిషన్ అనేక సిఫారసులుచేసింది. దీనిలో అత్యధిక భాగాన్ని కేంద్ర మంత్రి వర్గం ఆమోదించింది.

శ్రీ సేన్ రేపు లోకసభలో ఈ విషయంపై వివరమైన ప్రకటన చేస్తారు.

అమెరికా-సోవియెట్‌ల వియన్నా సమావేశం

రెండవసారి ప్రారంభం

వియన్నా, ఏప్రిల్ 16— వ్యూహాత్మకాలకలమైన మారణాస్త్రాల ఉత్పత్తిని పరిమితం చేసేందుకై సోవియెట్-అమెరికాల మధ్య ఇంతకుముందు మొదలైన సంభాషణలు తిరిగి నేడు ఇక్కడ ప్రారంభమైనాయి.

ఈ సమావేశంలో "నిర్దిష్టమైన ప్రతిపాదనలు" చర్చకు రానున్నాయని అమెరికన్ ప్రెసిడెంట్ నిక్సన్ ఒక సందేశంలో తెలిపారు. నాల్గవయాత్రాక్రమం ఇలాంటి సమావేశం హెల్సింకీలో జరిగింది.

శ్రీ నాగిరెడ్డి ప్రభృతులపై కుట్ర కేసు

ఛార్జిషీటు దాఖలుకు ప్రభుత్వానికి మెజిస్ట్రేట్ తుది అవకాశం

హైదరాబాద్, ఏప్రిల్ 16— కుట్రకేసు సంబంధంగా చాలరోజులుగా రిమాండ్ ఖైదీలుగావున్న కమ్యూనిస్టు రివల్యూషనరీస్ నాయకుడు శ్రీ నాగిరెడ్డిపైన మరొక 33 మంది పైన వెంటనే ఛార్జిషీటులు దాఖలు చేయాలని కుట్రకేసు విచారణకు నియమించిన స్పెషల్ మెజిస్ట్రేట్ నేడు ప్రభుత్వానికి సూచించారు.

ఈ ఒక్కసారికే వాయిదా అవకాశమిస్తున్నానని, మరొకసారి వాయిదాకు తాను అంగీకరించనని మేజిస్ట్రేట్ తెలిపారు.

రిమాండ్ ఖైదీలను నేడు స్పెషల్ కోర్టుకు హాజరుపరచారు. ఈ రోజునే ఛార్జిషీటు కూడా దాఖలు చేయవలసివుంది. కాని చేయలేదు.

హైదరాబాద్ పరిసరాలు దాటి కదలరాదని తనపై విధించిన ఆంక్షను తొలగించవలసిందిగా శ్రీ సనకా బుచ్చిరోటయ్య పెట్టుకున్న అర్జీపై విచారణను మేజిస్ట్రేట్ రేపటికి వాయిదా వేశారు.

పార్లమెంటు విశేషాలు

దేశంలో తీవ్రంగా ఉక్కు కొరత

ఫలితంగా పారిశ్రామికోత్పత్తులు పడిపోయినట్టు మంత్రి ఫకృద్దీన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16—

దేశంలో ఉక్కు తగినంతగా లభ్యంకావ పోవడంతో ఇటీవల పారిశ్రామికోత్పత్తులు దెబ్బతిన్నాయని పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫకృద్దీన్ నేడు లోకసభలో ప్రకటించారు.

మంత్రిత్వ శాఖ పద్దులపై జరిగిన తీర్మానాన్ని ఆమోదించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెన్నీ సూచించారు.

సావధాన తీర్మానం అయిపోయిన వెంటనే శ్రీ బెన్నీ నిలబడి లెసన్‌టు శ్రద్ధాంజలి ఘటించే తీర్మానాన్ని ప్రవేశపెట్టే సమస్యపై నిర్ణయం చేయడానికి ప్రతిపక్ష నాయకులు, పార్లమెంటరీ పార్టీల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కూడా సూచించారు.

డాక్టర్ మిశ్రాకు శ్రద్ధాంజలి

మంగళవారంనాడు మాస్కోలో మరణించిన మాజీ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ యు. మిశ్రాకు లోకసభ శ్రద్ధాంజలి పలికింది.

ఆయన స్మృత్యర్థం సభ నిముషం మౌనం పాటించింది.

చవుక కార్లు

ప్రభుత్వ రంగంలో చిన్నకార్లు కాదుగాని చవుకరకం— అయిదువేల నుంచి ఆరువేల ఖరీదుగల కార్లను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

హనుమంతయ్య సూచన

పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసు ప్రకారం ఉక్కు కార్యాగారాలవంటి ప్రభుత్వ సంస్థలలోని కార్మికులు యాజమాన్యంతో సంబంధాలను ఏర్పరచుకొనాలని శ్రీ హనుమంతయ్య సూచించారు.

ప్రభుత్వ వైఖరి

మంత్రివేట్ రంగానికి ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కాని గుణాత్మక ధోరణులు అభివృద్ధికలవంద కేంద్రీకృతం కావడానికి మాత్రం తాము వ్యతిరేకిస్తున్నట్టు పరిశ్రమాభివృద్ధి స్టేట్ మంత్రి శ్రీ రఘునాథరెడ్డి వివరించారు.

ఇండియాలో పెట్టుబడిదారి వ్యవస్థ పరిణామం గురించి నిన్న పార్లమెంటులో స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ డి. ఎన్. ఎల్ డియా చెప్పిన దానికి సమాధానం చెబుతూ ప్రజల లాభక్షేమాల కోసం ఆర్థిక వ్యవహారాలలో ప్రభుత్వం కలుగజేసుకోవడం 17వ శతాబ్దంలోనే అంగీకరించబడిందన్నారు.

దండకారణ్యంలో పునరావాసం

మధ్యప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాలనుంచి కేంద్ర ప్రభుత్వం స్థలాలను సేకరించి గలిగి నట్టయితే దండకారణ్యంలో ఏడాదికి రెండు వేల మంది వాండీకులకు పునరావాసం కల్పించే లక్ష్యం సాధించవచ్చునని కార్మిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్ చెప్పారు.

లెనిన్ శతజయంతి సందర్భంలో ఒక మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ సభ్యులకు హామీ ఇచ్చారు.

ఇండియాపై దాడికి పాకిస్తాన్ సన్నాహాలు

రక్షణశాఖ పార్లమెంటరీ సలహా సంఘం సమావేశంలో పలువురు సభ్యుల ఆందోళన

సైనికదళం సంఖ్యాబలంపై గరిష్ఠపరిమితి విధింపు సమంజసమేనని స్వర్ణ సింగ్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17—

పశ్చిమ పాకిస్తాన్‌లో ఆయుధ సంపత్తి పెరుగుదల, తూర్పు పాకిస్తాన్‌లో సైనికదళాల సంచారం, చైనాతోకలసి ఇండియాపై దాడిచేసే అవకాశాలపై రక్షణ శాఖ పార్లమెంటు సభ్యుల సలహా సంఘం సమావేశంలో సభ్యులు గుచ్చిగుచ్చి అడిగారు.

స్వతంత్ర పార్టీ నాయకుడు ప్రొఫెసర్ రంగా అధికార కాంగ్రెసు సీనియర్ సభ్యుడు శ్రీ అజిత్ ప్రసాదీ జైన్, శ్రీ కౌర్ ప్రభృతులు ఈ సమస్యపై ప్రశ్నల వర్షం కురిపించారు.

చైనా, రష్యాల నుంచి పాకిస్తాన్ ఆయుధ సేకరణలను ఇండియా గుర్తిస్తున్నదని రక్షణ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్ సభ్యులకు హామీ ఇచ్చారు.

సైనికదళాలు మునుపటికన్న బాగా శిక్షణ పొందిన స్థితిలో వున్నాయని, పరికరాలు కూడా బాగా వున్నాయని చెప్పారు.

రక్షణ అవసరాలను జాగ్రత్తగా పరిశీలించిన మీదటనే సైనిక బలాన్ని 8 లక్షల 28 వేలకు నిర్ధారించినట్టు ఇది ఇప్పటికి చాలునని ఆయన పేర్కొన్నారు.

సైనికదళం సంఖ్యాబలంపై గరిష్ఠ పరిమితి విధించడానికి అదనపు పన్ని విధించాలని. ఆయుధ శక్తిని పెంపొందించడానికి సాధ్యమైనన్ని సర్వ ప్రయత్నాలు చేస్తున్నట్టు రక్షణ మంత్రి పేర్కొన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో సైనికదళాల పెంపుదలదృష్ట్యా, సైన్యంలో సైనికులను చేర్చుకొనడంపై పరిమితిని తరువాత మార్చుకొనవలసిన పరిస్థితి ఏర్పడవచ్చునని కమిటీలో కొందరు సభ్యులు వారించారు.

నక్సలైట్ విధ్వంసకాండ ఉన్మాద చర్య

కలకత్తా యూనివర్సిటీ లైబ్రరీ, సెంట్రల్ ఆఫీసులపై చేతిబాంబులతో దాడి

పుస్తకాలు, ఫర్నిచర్ ధ్వంసం: విశ్వవిద్యాలయ ఆస్తికి అపారనష్టం

కలకత్తా, ఏప్రిల్ 16—

ఉన్మత్తులైన కొంతమంది నక్సలైట్ విద్యార్థులు నేటి మధ్యాహ్నం కలకత్తా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ గదిపైన, సెంట్రల్ లైబ్రరీపైన దాడిచేసి, విధ్వంసకరమైన నష్టం వాటిల్లజేశారు. బాంబులతో దాడిచేసి, నానాదీధర్మం చేశారు. పుస్తకాలు, ఫర్నిచరు ధ్వంసంచేశారు.

యూనివర్సిటీకి పంపించిన ఒక పోలీసు బృందం ప్రెసిడెన్సీ కళాశాల దగ్గిర మోహరించి వుండగా నక్సలైట్ విద్యార్థులు దాడిచేశారు. ఈ కళాశాల యూనివర్సిటీకి అనుబంధమైనది.

ఈ దాడిలో 15మంది విద్యార్థులు చనిపోయారు. వారిలో ముగ్గురుమంది ప్రెసిడెన్సీ కళాశాలకు చెందినవారే. వారు మధ్యాహ్నం 12.30 గంటలకు యూనివర్సిటీ ఆవరణలో ప్రవేశించి "మావో వర్ధిల్లాలి" అంటూ విగ్రహాలను ధ్వంసంచేస్తూ లైబ్రరీలోకి ప్రవేశించారు.

వాళ్ళు మొదట ఒక చేతి బాంబు పేల్చారు. ఆ పిమ్మట పుస్తకాలు, ఫర్నిచర్ తగులబెట్టసాగారు. కిటికీలు పగలకొట్టారు. టెలిఫోన్ తీగెలు త్రెంచారు. టీవీపట్ల నాశనం చేశారు. ఇందులో ఒకరకపు పుస్తకాలున్న షెల్ఫ్ మీదకు ఎక్కి గోడ గడియారాన్ని పగలగొట్టారు.

లైబ్రరీలోవున్న అనేక మంది విద్యార్థులు భయపడి పై అంతస్తు ఎక్కారు. దుండగులు సిండికేట్ గదిపైనికూడా అనేక బాంబులు విసిరారు.

ఇది ఇలా వుండగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ సేన్ తన గది విడిచి బయటకు వెళ్ళిపోగానే, దుండగులు ఆయన గదిపై దాడిచేసి, కుర్చీలు, బల్లలు నాశనం చేశారు.

కొంత కాలం క్రితం అరెస్టయిన నక్సలైట్ విద్యార్థిని విడుదలచేయాలని కోరుతూ విద్యార్థులు నినాదాలు ఇచ్చినట్టు అధికారి ఒకరు ప్రకటించారు.

ప్రచురణకర్త కొట్టుపై దాడి

కలకత్తా, ఏప్రిల్ 16—కొంతమంది నక్సలైట్ యువకులు ఉత్తరకలకత్తాలోని ఒక ప్రచురణకర్త కొట్టుపైన నేడు దాడి చేసి, మహాత్మా గాంధి పుస్తకాలను తగులబెట్టారు.

పోలీసులు వెంటనే కొట్టువద్దకురాగానే దుండగులు పారిపోయారు.

పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నిన్ననే ప్రచురణకర్త మహాత్మాగాంధీపై ఏర్పాటుచేసిన ఒక గోష్ఠికి అధ్యక్షత వహించారు.

రైల్వేలకు 36 కోట్లు నష్టం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16— సామర్థ్యం క్షీణించడంవల్ల, దుర్వినియోగంవల్ల, టికెట్టు లేకుండా ప్రయాణించే వారివల్ల, ఆదాయం పడిపోయినందున— ఏటా మన రైల్వేలకు నష్టమవుతుంది. 36 కోట్ల నష్టం వస్తున్నదని రైల్వే మంత్రి శ్రీ సేన్ పార్లమెంటు యిక్కడ రైల్వే వారోత్సవ సభలో మాట్లాడుతూ చెప్పారు.

జంటనగరాలలోని జూనియర్ కాలేజీలలో అ

గృహ నిర్మాణ, పట్టణ అభివృద్ధి కార్యక్రమాల పెట్టుబడి సంస్థ

225 కోట్ల నిధితో ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం : డాక్టర్ల, ఇంజనీర్ల సేవల వినియోగం బిల్లుకు సమ్మతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17—

గృహనిర్మాణ, పట్టణ అభివృద్ధి కార్యక్రమాల పెట్టుబడి సంస్థ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం నిన్న ఆమోదించింది. 225 కోట్ల రూపాయలు నిధితో ఆ సంస్థను ప్రారంభిస్తారు.

ఆ సంస్థ అధ్యక్షుని, మిగిలిన సభ్యులను త్వరలోనే నియమిస్తారు.

డాక్టర్ల, ఇంజనీర్ల సేవా వినియోగం బిల్లు

డాక్టర్ల, ఇంజనీర్ల సేవా వినియోగం బిల్లును కూడా మంత్రివర్గం ఆమోదించింది. ఈ బిల్లుద్వారా యుద్ధ సమయంలోనే గాక, ఇతర ప్రయోజనాలకోసం కూడా అయిదు సంవత్సరాల పాటు డాక్టర్ల, ఇంజనీర్ల సేవలను ప్రభుత్వం వినియోగించుకోడానికి అధికారం లభిస్తుంది.

ఆ విధంగా సర్వీసులను అయిదు సంవత్సరాల పాటు వినియోగించుకున్నవారికి, తిరిగి వారి ఉద్యోగం వారికి ఇచ్చే హామీ వుంటుంది.

జాతీయ ఆరోగ్య సంస్థలను అలోపతి వైద్యం ప్రాతిపదికమీదనే కాకుండా, ఆయుర్వేదం, హోమియోపతి, యూనాని వైద్య విధానాలను కూడా దేశంలో అభివృద్ధి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.

సంవత్సరం కంట్రోలు క్రిందికి వొగ్గును కూడా తీసుకురావడానికి వీలుగా శేయాకు తోటల చట్టాన్ని సవరించాలనే ప్రతిపాదనను కూడా మంత్రివర్గం ఆమోదించింది.

పాకిస్తాన్ సైనిక కూటాల నుంచి వైదొలగగలదా!

కరాచీ, ఏప్రిల్ 17— ఆసియ దేశాలలో చేరడానికి అటంకంగావున్న సైనిక కూటాల సభ్యత్వం నుంచి పాకిస్తాన్ వైదొలగవచ్చునని ఇక్కడ దౌత్య పరిశీలకులు భావిస్తున్నట్టు పి. టి. ఐ. ప్రత్యేక విలేకరి శ్రీ ఎ. బాలు వ్రాస్తున్నారు.

ఆసియ రాజ్యాల శిఖరాగ్ర సభ సన్నాహక సమావేశంలో ఆసియ దేశాలలో పాకిస్తాన్‌ను చేర్చుకొనాలన్న ప్రతిపాదనపై జరిగిన చర్చల ఆధారంగా దౌత్య పరిశీలకులు ఈ నిర్ణయానికి వస్తున్నారు

ఆసియ రాజ్యాల మహాసభలో చేరాలంటే మహాసభ సూత్రాలకు అనుగుణంగా రావల్పిండి కొన్ని చర్యలను గైకొనవలసి వుంటుందని. ఇందుకు వీలుగా సైనిక కూటాల నుంచి పాకిస్తాన్ వైదొలగవచ్చునని దౌత్య పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

సైనిక కూటాల నుంచి వైదొలగాలని పాకిస్తాన్ యోచిస్తున్నట్టు గత మూడు మాసాలుగా అంకారాలో వదంతులు వ్యాపించాయి.

కావలెను

"ఆంధ్రజ్యోతి" ప్రెస్‌కు కొత్తగా పని నేర్చుకున్నవారైనా, అనుభవం కలవారైనా కంపోజిటర్లు కావలెను.

ఈ క్రింది అడ్రసుకు దరఖాస్తులు పంపించాలి.

మేనేజరు,
"ఆంధ్ర జ్యోతి"
పోస్టు బాక్స్ నెం. 3334
విజయవాడ-2.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు అటవీ శాఖ ఏలూరు పారెస్టు డివిజను అమ్మకపు ప్రకటన

ఏలూరు పారెస్టు డివిజను, విజయవాడ రేంజిలో జప్తు చేయబడిన 1. ములకాలు కర్రలు 2. లాటీలు. 3. మంచపు పట్టీలకు పనికివచ్చు పెడుళ్ళు మొత్తం నెం. 72,960 రు. తి. 24-4-70 వ తేదీ మధ్యాహ్నము 3 గం॥ లకు ఏలూరు జిల్లా పారెస్టు ఆఫీసువద్ద ఏలూరు జిల్లా పారెస్టు ఆఫీసరువారిచే గాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని బహిరంగముగా వేలము చేయబడును. వేలము వివరములు ఏలూరు జిల్లా అటవీ అధికారి కార్యాలయమున ఆఫీసు పనిచేయు వేళలందు పొందగలరు.

(సం) వి. జానకిరామనాయుడు,
జిల్లా అటవీ అధికారి,
ఏలూరు.

మచిలీపట్నం మునిసిపాలిటీ టెండరు నోటీసు

ఈ దిగువ సుదిహరించిన పని చేయుటకు సమోదుకాబడిన కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు తి. 5-5-70 వ తేదీ సాయంత్రం 3-00 గంటలకు గాని. అంతకు ముందుగాని మునిసిపల్ ఆఫీసునందు కార్యదర్శిగారిచే గాని లేక వారి అధికారము పొందినవారిచేగాని స్వీకరింపబడును. రాబడిన టెండర్లు అదేరోజు 3-30 గంటలకు హాజరుగా నున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును. పదరు టెండర్లు ఒకటిగాని, లేక మొత్తముగాని ఏ కారణము ఉదహరించకయే ఆమోదించుటకు లేక నిరాకరించుటకు పురపాలక సంఘము వారికి అధికారము గలదు. టెండరు ఫారము 1 కి రూ॥ 2-00 లు చెల్లించి మునిసిపల్ యింజనీరుగారి ఆఫీసు నుండి తి. 4-5-70 వ తేదీ లోగా పొందవచ్చును.

క్ర. నెం.	పని వివరము	టెండరు మొత్తము	టెండరు ధరావతు
1.	15 వ వార్డులో ఈ మెయిన్ కాలువ కూడలి నుండి బహిరంగ బజారు నెం. 124 వరకు గల నారాయణపురం రోడ్డును ఎత్తుచేసి కొండరాయి పరచుట.	రు॥ 10,366/-	రు॥ 318/-

సం॥ యస్. మంగాచార్యులు,
కార్యదర్శి.

రాష్ట్రపతి పాలనకు వ్యతిరేకంగా ఐక్య ఆందోళన

పశ్చిమ బెంగాల్ ప్రజలకు మార్క్సిస్టు పార్టీ విజ్ఞప్తి

కలకత్తా, ఏప్రిల్ 17 — పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలనకు వ్యతిరేకంగాను, రాష్ట్రంలో ఐక్య సంఘటన పాలనలో సాధించిన హక్కుల రక్షణకు ఐక్య ఆందోళనను ప్రారంభించవలసిందని. మార్క్సిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర ఆర్. ఎస్. పి. కార్యదర్శి శ్రీ మణిన్ పాల్‌కు రాష్ట్ర మార్క్సిస్టు పార్టీ తరపున కార్యదర్శి శ్రీ ప్రమోద్ దాస్‌గుప్తా, శ్రీ సరోజ్ ముఖర్జి వ్రాసిన లేఖలో, బలమైన ఉద్యమాలు నిర్మించడానికి తమ పార్టీ శక్తి కొందీ కృషి చేస్తున్నదని ప్రజలకు విధేయులై ఉండే అన్ని శక్తులు ఈ లక్ష్య సాధనలో ఐక్య ఆందోళన కొనసాగించడానికి మార్గాలను కనుగొంటాయని తాము భావిస్తున్నట్టు తెలియజేశారు.

సోవియెట్ ప్రధాని కోసిగిన్

మాస్కో, ఏప్రిల్ 17— ప్రధాని అలెక్సీ కోసిగిన్ ఇన్ఫ్లుయెంజా నుంచి కోలుకొన్నారని, అధికార కార్యకలాపాలలో పాల్గొంటున్నారని సోవియెట్ విదేశాంగ శాఖ నిన్న ప్రకటించింది.

66 సంవత్సరాల వయస్సుగల కోసిగిన్‌ను చికిత్సకోసం క్రెమ్లిన్‌లోని వైద్య కేంద్రంలో వార్డవ తేదీన చేర్చారు.

ప్రభుత్వం భూముల పంపిణీ విధానం

లింగగూడెం సభలో మంత్రి శ్రీ వెంగళరావు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఏప్రిల్ 17— మొన్న రాష్ట్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు లింగగూడెం బహిరంగసభలో ప్రసంగిస్తూ, భూములు లేని కోయ ప్రజలకు ప్రభుత్వం భూములను పంపిణీచేసే విధానాన్ని వివరించారు.

సభకు అధ్యక్షత వహించిన కొత్తగూడెం సమితి అధ్యక్షులు శ్రీ చేకూరి కాశయ్య ప్రసంగిస్తూ, హరిజనులు, గిరిజనులు కాని వెనుకబడిన వర్గాలవారు తమ భూములనుంచి వారిని తొలగిస్తారనే భయంతో వున్నారని, అట్టివారికి రక్షణ కల్పించడానికి ప్రభుత్వం పూనుకోవలెనని విజ్ఞప్తిచేశారు.

సభలో అల్వారావుపేట సమితి అధ్యక్షులు శ్రీ కందిమళ్ళ వెంకట్రామారావు, రాజ్య సభ సభ్యులు శ్రీ కోట పున్నయ్య, శాసన సభ్యులు శ్రీ పానుగంటి పిల్లయ్య, జిల్లా కాంగ్రెసు కోశాధికారి శ్రీ వి. నరసింహారావు, కల్లూరి సమితి అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి, తిరువూరు సమితి అధ్యక్షులు శ్రీ కొల్లి పాపన వీరరాఘవరావు కూడా ప్రసంగించారు.

శ్రీ ఏటుకూరి రత్తయ్య శాలువ స్వాగతం పలికారు.

(2వ కాలం తరువాయి)

అరెస్టు చేసిన విద్యార్థులను సత్వరమే విడుదల చేయాలని అభ్యర్థిస్తూ తదితర విద్యార్థులు ఆర్.టి.సి. బస్సులపై రాళ్ళు రువ్వగా, నాలుగు బస్సులు ముందు వైపున ప్రక్కల గల గాజు కిటికీలు బద్దలైనాయి.

పోలీసుల తర్కాకు విరసనగా వరంగల్ ప్రాంతంలోని విద్యార్థులు తరగతులకు హాజరుకాలేదు.

ఆర్థిక వ్యవస్థలో సహకార సంస్థల గుత్తాధిపత్యం

కొనసాగదని కేంద్రమంత్రి శ్రీ షిండే హామీ

సంస్థల కార్యకలాపాలను సంస్కరించాలని సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17—

ఆర్థిక వ్యవస్థలోని రక్షిత రంగాలలో సహకార సంస్థలు గుత్తాధిపత్యం కొనసాగించగలవని భావించరాదని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు హెచ్చరించారు.

ప్రభుత్వ కోపరేటివ్ మార్కెటింగ్ సమాఖ్యల రెండు రోజుల సదస్సుకు శ్రీ షిండే ప్రారంభోత్సవం చేస్తూ, ఆర్థికాభివృద్ధి తక్షణావశ్యకమని, సహకార సంస్థలు తమ వ్యవస్థ, కార్యక్రమాలను సంస్కరించనట్లయితే కొన్ని ప్రాంతాలలో అదనపు లేదా ప్రత్యామ్నాయ సంస్థలను ఏర్పాటు చేసుకొనడానికి మనం సంసిద్ధులమై వుండాలని పేర్కొన్నారు.

వాణిజ్య బ్యాంకులు ఇప్పుడు వ్యవసాయ రంగానికి ఆర్థిక సహాయం కలుగజేస్తున్నాయి.

ఎరువుల పంపిణీలో కూడా హెచ్చుగా ప్రయివేటు రంగానికి అవకాశాలు కలవు. క్రిమిసంహారక ద్రవ్యాల పంపిణీకి కూడా ఇదే వ్యవస్థ వుండవచ్చు.

వ్యవసాయ పరికరాల కార్పొరేషన్ల వంటి వివిధ ప్రత్యేక సంస్థలు రంగంలోకి వచ్చాయి. ఇటువంటి అభివృద్ధి ఫలితంగా సహకార సంస్థలు పోటీకి నిలబడవలసి వుంది.

సహకార సంస్థలు సహేతుకమైన సూత్రాలపై పనిచేస్తేనే అవి ఇటువంటి పోటీకి తట్టుకోగలవు అని అన్నారు శ్రీ షిండే.

ప్రభుత్వ రంగం సంస్థలు, సహకార సంఘాలు పరస్పరం సహకరించుకొంటున్నట్టుగానే. సహకార సంస్థలు అంతర్భాగంగా ఇదేవిధంగా వ్యవహరించాలని కేంద్ర మంత్రి హితవు చెప్పారు.

సహకార మార్కెటింగ్ పాత్ర గురించి ప్రస్తావిస్తూ, ఇది ప్రయివేటీ వర్తకాన్ని క్రమశిక్షణాబద్ధం చేయడానికి, వంపిణీ వ్యవస్థలో సన్నకారు రైతులకు లాభం చేకూర్చడానికి వినియోగపడగలదని ఆయన వివరించారు.

సహకార సంస్థలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సంసిద్ధతను వ్యక్తంచేసినప్పటికి పటుతరమైన మద్దతు రైతుల నుంచి రావాలని శ్రీ షిండే చెప్పారు.

లెనిన్ శతజయంత్యుత్సవాలు

రష్యాలో అధికార కార్యక్రమానికి బ్రెజ్నెవ్ ప్రారంభోత్సవం

మాస్కో, ఏప్రిల్ 17— కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత లెనిన్ శతజయంతి సందర్భంలో అధికార ఉత్సవాలకు సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఓల్గా నది ఒడ్డున లెనిన్ జన్మించిన దేశంలో ఈ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ లెనిన్ లక్ష్యాలు పూర్తిగా నెరవేరగల వన్న ప్రగాఢ విశ్వాసాన్ని బ్రెజ్నెవ్ వ్యక్తం చేశారు.

ఈ సభలో కమ్యూనిస్టు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు అలెగ్జాండర్ షెలిపెన్ కూడా ప్రసంగించారు.

అంతకుముందు షెల్పిన్ రెండు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ ప్రెస్ యూనియన్ సమావేశంలో సుదీర్ఘ ప్రసంగం చేశారు.

లెనిన్ శతజయంత్యుత్సవాలలో భాగంగా మంగళవారంనాడు క్రెమ్లిన్‌లో కమ్యూనిస్టు పార్టీ, ప్రభుత్వ సమావేశం జరగగలదని అనుకుంటున్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్

మద్రాసు, ఏప్రిల్ 17— అధికార కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఢిల్లీ నుంచి నేటి మధ్యాహ్నం విమానంలో ఇక్కడికి వచ్చారు. ఆయన తమిళనాడు కాంగ్రెసు రాజకీయ మహాసభలో పాల్గొనడానికి రేపు తిరుచి మీదుగా మన్నారుగుడి వెడతారు.

అధికార కాంగ్రెస్‌లో విలీనం సమస్య

శ్రీ చరణ్‌సింగ్‌కు మధ్యప్రదేశ్ బి. కె. డి. కార్యవర్గం విజ్ఞప్తి

భోపాల్, ఏప్రిల్ 17— ఏ ఇతర రాజకీయ పార్టీలోను విలీనం అయ్యే సమస్య లేదని స్పష్టం చేయవలసిందని, పార్టీ అధ్యక్షుడు, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన శ్రీ చరణ్‌సింగ్‌కు, భారతీయ క్రాంతిదళ్ మధ్యప్రదేశ్ శాఖ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

అధికార కాంగ్రెస్‌తో విలీనం కావచ్చునని వస్తున్న వార్తలను అరికట్టవలసిందని కూడా కార్యవర్గం కోరింది.

ఇతర పార్టీలతో విలీనం కాకూడదని జాతీయకార్యవర్గం లక్నోలో చేసినతీర్మానాన్ని ఆమోదించినట్టు రాష్ట్ర కార్యవర్గం నేడు విడుదలచేసిన తీర్మానంలో తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం విధించ తలపెట్టిన వ్యవసాయ సంపద పన్ను ప్రతిపాదనను ఉపసంహరించుకోవడం మంచిదని, అనవసరమని, అన్యాయమని కార్యవర్గం భావించింది.

సమావేశానికి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ భన్వర్‌లాల్ బహేతా అధ్యక్షత వహించారు. కేంద్ర పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ రతన్ మల్‌జైన్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

ఒంగోలు జిల్లా రాజకీయ సభలు

మార్కాపురం, ఏప్రిల్ 17— ఒంగోలు జిల్లా కాంగ్రెసు ప్రథమ రాజకీయ యువజన కాంగ్రెసు మహాసభలు 28వ తేదీన ఇక్కడ జరుగుతాయి.

ఉదయం తొమ్మిది నుంచి 12 గంటల వరకు జిల్లా యువజన కాంగ్రెసు మహాసభ మధ్యాహ్నం 2-30 నుంచి సాయంత్రం అయిదు గంటలవరకు జిల్లా రాజకీయ మహాసభ జరుగుతాయి.

రాత్రి ఏడు గంటలకు జరిగే బహిరంగ సభలో సర్వశ్రీ ఎన్. విజలింగన్న, వీలం సంజీవరెడ్డి, పెండెకంటి వెంకట సుబ్బయ్య, ఎ.బి. గుప్త, శ్రీమతి తారకేశ్వరి సిన్హా తదితరులు పాల్గొంటారు.

వ్యవసాయ సంపద పన్ను చెల్లింపుదార్ల వివరాలు

కొద్ది నెలలలో సర్వే జరపనున్నట్టు రాష్ట్ర ఇన్‌కమ్‌టాక్సు కమిషనర్ శ్రీ వర్మ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 17—

రాష్ట్రంలో వ్యవసాయ సంపదపన్ను విధింపు కిందికి వచ్చేవారి సంఖ్యను తెలుసుకోడానికి వచ్చే కొద్ది నెలలలో సర్వే జరుపుతామని ఇన్‌కంటాక్సు కమిషనర్ శ్రీ ఎం. డి. వర్మ నేడిక్కడ చెప్పారు.

ఇప్పుడు తలపెట్టిన ఈ పన్ను విధింపు, వచ్చే ఏప్రిల్ నెల ఒకటవ తేదీ నుంచి అమలులోకి వస్తుంది. వ్యవసాయ భూములతోసహా. వ్యక్తులుగా అయితే 2.5 లక్షల రూపాయలకుపైగా ఆస్తి కలిగినవారిపైన, కుటుంబాలుగా అయితే, 3.5 లక్షల రూపాయలకుపైగా ఆస్తి కలిగినవారిపైనా వ్యవసాయ సంపదపన్ను విధిస్తారు. వచ్చే జూన్ 30 వ తేదీలోగా స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలు తెలియజేయడానికి గడువు ఇచ్చారు.

సర్వే జరపడానికి అదనంగా 32 మంది ఇన్‌కంటాక్స్ అధికారులను, మరొక కమిషనర్‌ను నియమించారు. అవసరమైన ఇన్‌స్పెక్టర్లేగాక వీరితో ఇద్దరు కమిషనర్లు, 144 మంది ఇన్‌కంటాక్సు అధికారులు వుంటారు.

సంపద పన్ను నుంచి వ్యవసాయ భూముల రూపంలోవున్న సంపదను మినహాయించారు. కాని, ఏప్రిల్ నెల ఒకటవ తేదీ నుంచి సంపదపన్ను విధించడానికి ఆ ఆస్తి విలువను కూడా కలుపుతారు.

సర్వే పూర్తికానిదే ఎంత మంది పై ఈ పన్ను విధింపు కిందికి వస్తారో, రాష్ట్రంలో ఎంత పన్ను వసూలు అవుతుందో తాను తెలియజేయలేనని శ్రీ వర్మ నేడు ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

సంపద పన్ను వల్ల ఆదాయం 4.75 కోట్ల రూపాయల వరకు వుండవచ్చునని, అందులో సుమారు మూడోవంతు ఆంధ్రప్రదేశ్ నుంచి రావచ్చునని, ఉన్నప్పుడు ఆర్థిక శాఖ మంత్రిగా శ్రీ మురార్జీ దేశాయ్ అంచనా వేశారు.

ఇందుకు సంబంధించిన సమాదారం సేకరణకు గ్రామ, తాలూకా కార్యాలయం స్థాయిలో లభ్యమయ్యే రికార్డుల ప్రాతిపదికపై ప్రధానంగా ఆధారపడి వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం వద్ద, జాతీయ సమూనా సర్వే వద్ద కొంత సమాదారం వుంది. ఈ సమాదానాన్నంతటిని సేకరించి సమన్వయ పరుస్తారు.

వ్యక్తుల సంపదను ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం సరిగా అంచనా వేయడం అత్యంత ముఖ్య విషయమని శ్రీ వర్మ చెప్పారు. ఆ ప్రాతిపదికపై కొన్ని సూత్రాలు రూపొందించి, వాటి ననుసరించి సంపద అంచనా వేయడం జరుగుతుందని శ్రీ వర్మ వివరించారు.

బీహార్ పట్టణంలో కర్ఫ్యూ తొలగింపు

పాటా, ఏప్రిల్ 17 — బైదాసా పట్టణంలో బుధవారంనాడు జరిగిన అల్లర్లదృష్ట్యా విధించిన కర్ఫ్యూను 38 గంటల తర్వాత నేటి ఉదయం తొలగించారు.

ఈ సంఘటనలలో 18 మంది మరణించారు. పెక్కుమంది పోలీసులతోసహా 38 మంది గాయపడ్డారు. శ్రీరామ నవమి ఊరేగింపుపై బాంబు విసరినప్పుడు ఈ అల్లర్లు చెలరేగాయి.

కుటుంబ సభ్యులుగా స్త్రీలకు మరికొన్ని అక్కుమలను కల్పించే బిల్లును ఏప్రిల్ 16 వ తేదీన ప్రవేశించి ప్రభుత్వం ఆమోదించినట్టు పారిస్ వార్త.

లోకసభలో జనసంఘ్, కమ్యూనిస్టుల వాగ్వాదం

పురాతనమైన వ్రాత ప్రతుల అమ్మకం విషయంపై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17— కాశ్మీర్ నాయకుడు ఒకడు పెక్కు పురాతనమైన వ్రాతప్రతులను విదేశీయులకు విక్రయించాడని చేసిన ఆరోపణపై నేడు లోకసభలో జనసంఘ్, కమ్యూనిస్టు పక్ష సభ్యుల మధ్య వాగ్వాదం జరగడంతో సభలో సదిహేను నిమిషాలసేపు గందరగోళం ఏర్పడింది.

విలువైన వ్రాతప్రతులను, పత్రాలను విదేశీయులకు అమ్మడానికి బాధ్యులైన వారిపై చర్య తీసుకుంటామని ప్రభుత్వం యిచ్చిన హామీని గురించి రామ్‌గోపాల్‌శాల్ వారె ప్రశ్నించారు. పురాతనమైన వస్తువులను విదేశీయులకు అమ్మడానికి షేక్ అబ్దుల్లా కూడా అనుమతించారని ఆయన ఆరోపించారు.

దీనితో సభలో గందరగోళం ప్రారంభమైంది.

సభలో షేక్ అబ్దుల్లా పేరు ప్రస్తావించి నప్పుడల్లా అభ్యంతరం ఎందుకు పెడుతున్నారని శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పాయ్ ప్రశ్నించారు.

జనసంఘ్ సభ్యులు ఎప్పుడూ "అటువంటి ప్రశ్నలు వేస్తుంటారు" అని శ్రీ రామావతార్‌శాస్త్రి అనడం వివిసించింది. సత్పలైట్స్, షేక్ అబ్దుల్లావంటి జాతీయ వ్యతిరేకులను కమ్యూనిస్టు పార్టీ సమర్థిస్తుందని కె. ఎల్. గుప్తా తిరిగి అన్నారు. షేక్ అబ్దుల్లా పేరు చెప్పినప్పుడల్లా వారికి "కడుపులో నొప్పి వస్తుంది"అని కూడా ఆయన అన్నారు.

పేర్లు ప్రస్తావించవలదని స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిల్లాన్ అనేకసార్లు సభ్యులను హెచ్చరించారు.

కొత్తగూడెంలో విద్యార్థుల ప్రదర్శన

కొత్తగూడెం, ఏప్రిల్ 17— మొన్న సుమారు 50 మంది విద్యార్థులు నల్ల బ్యాడ్జీలను ధరించి "మాకు ప్రత్యేక రాష్ట్రం కావాలి", "పోలీసు జులుం నశించాలి"అంటూ నినాదాలిస్తూ ప్రదర్శనలను జరిపారు.

సాయుధ పోలీసులు ఆ ప్రదేశానికి వచ్చినప్పుడు ఈ ప్రదర్శకులు చెదిరిపోయారు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 16

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1970 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon, and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission; Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64, and to repatriates from Burma and Ceylon who migrated on or after the 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with seperate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with prescribed fee Order Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 18th May, 1970 (1st June, 1970 for applicants from abroad and for those in the Andaman, Nicobar, Laccadiva, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 1, 6, 14 and 15 permanent. Posts at S. Nos. 8, 10, 11 and 16 permanent but appointment to be made on temporary basis. Posts at S. Nos. 9 and 16 temporary but likely to be made permanent. Posts at S. Nos. 4, 5, 7 and 13 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 2, 3 and 12 temporary but likely to continue. Post at S. No. 17 temporary.

One post at S. No. 2 reserved for Scheduled Castes candidates failing which reserved for Scheduled Tribes candidates and failing both is to be treated as unreserved. One post at S. No. 13 reserved for officers who were commissioned in the Armed Forces on a temporary basis after 1-11-1962 and later released. If suitable candidates from the reserved categories are not available all the above posts are to be treated as unreserved. Post at S. No. 10 reserved for Scheduled Castes candidates who alone need apply. One post at S. No. 5 reserved for Scheduled Castes candidates.

1. One Director, National Gallery of Modern Art, New Delhi, Ministry of Education & Youth Services. Pay Rs. 700—40—1100—50/2—1250. Age between 35 and 45 years. Qualifications essential (i) Degree of a recognised university. (ii) At least five years' administrative experience in a gallery of museum or experience of organising exhibitions for a similar period. (iii) Adequate knowledge of Indian Art with special reference to Modern Art.

2. Three Managers, Grade II, Printing & Stationery Department, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Pay Rs. 700—40—1100—50/2—1150. Age 35 years and below. Qualifications essential (i) At least a Diploma in Printing & Allied Trades of a recognised technical institution in India or abroad (ii) About eight years' experience in a responsible capacity in a well-established printing house including about three years in a supervisory capacity.

3. One Statistical Officer (Programming), Preinvestment Survey of Forest Resources, Ministry of Food, Agriculture, Community Development and Co-operation (Department of Agriculture). Pay Rs. 400—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 35 years and below. Qualifications essential (i) Master's degree in Statistics, or in Mathematics/Economics/Commerce with Statistics as one of the papers of a recognised university; Or Degree of a recognised university with Mathematics or Statistics or Economics as a subject plus a recognised diploma obtained after at least two years' post-graduate training in Statistics. (ii) About three years of statistical/data processing work including about two years' experience in programming/system design on an electronic computer.

4. One Publicity-cum-Education Officer, Directorate of Family Planning, Delhi Administration, Delhi. Pay Rs. 350—25—500—30—590—EB—30—800. Age 35 years and below. Qualifications essential (i) Degree of a recognised university or equivalent with proficiency in English, Hindi and Urdu. (ii) About five years' experience of journalistic/publicity work under Government or in a newspaper/news agency or publicity organisation of standing.

5. Two Assistant Editors, Department of Family Planning, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Pay Rs. 350—25—500—30—590—EB—30—800. Age 35 years and below. Qualifications essential (i) Degree of a recognised university or equivalent. (ii) About three years' journalistic experience in newspaper or news agency of standing and/or of experience of publicity work in a publicity organisation of repute with proficiency in Hindi journalism as evidenced by publication in Hindi newspaper or high class periodicals.

6. Two Posts of Cashier and Accountant, Kolar Gold Mining Undertakings, Ministry of Finance (Department of Economic Affairs). Pay Rs. 300—30—930. Age 35 years and below. Qualifications essential (i) Master's degree in Commerce of a recognised university or equivalent. Or Accountancy qualification recognised for enrolment in Register of Members maintained by the Council of the Institute of Chartered Accountants of India or the Final Examination of the Institute of Cost & Works Accountants, London, or the Indian Institute of Cost & Works Accountants, Calcutta. (ii) About five years' practical experience, preferably in Cost Accounting, of which about three years should have been spent either in a position of responsibility or in a professional capacity.

7. One Assistant Professor of Statistics, Maulana Azad Medical College, New Delhi, Delhi Administration. Pay Rs. 570—30—600—35—670—EB—35—950. Age 35 years and below. Qualifications essential (i) Second class Master's degree in Statistics or Mathematics (with Statistics) of a recognised university or equivalent. (ii) Three years' research/teaching experience in Statistics.

8. One Shift Manager, Delhi Milk Scheme, New Delhi, Ministry of Food, Agriculture, Community Development & Cooperation. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 45 years and below. Qualifications essential (i) Degree or diploma in Dairying of a recognised university/institution or Master's degree in Chemistry or Chemical Technology with specialised training in Dairying. Or Degree or Diploma in Animal Husbandry or Agriculture of a recognised university/institution with specialised training in Dairying. (ii) About five years' experience in a responsible capacity of running a dairy plant.

9. One Fodder Specialist (Civilian Class I), Military Farms, Ministry of Defence. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 40 years and below. Qualifications essential (i) M.Sc. degree in Agriculture or Agronomy or Botany or Chemistry of a recognised university/institution or Associate of IARI in Agronomy or equivalent. (ii) About five years' research experience in agronomical problems relating to fodder crops production, as evidenced by published papers. (iii) Knowledge of modern methods of investigation in agronomy.

10. One Lecturer (Ordinary Scale) in Physics, Delhi College of Engineering, Delhi. Pay Rs. 375—25—500—30—590—EB—30—650. Age 40 years and below. Qualifications essential (i) At least a second class M.Sc. degree in Physics of a recognised university or equivalent.

11. One Assistant Director General of Shipping, Directorate General of Shipping, Bombay, Ministry of Shipping & Transport (Transport Wing). Pay Rs. 700—40—1100—50/2—1250. Age between 35 and 45 years. Qualifications essential (i) Degree of a recognised university or equivalent. (ii) About seven years' experience in a responsible supervisory capacity in a Government office or a shipping company or a mercantile firm. (iii) Experience relating to shipping, commercial shipping, practices or laws applicable to shipping.

12. One Indian Interpreter, Central Water & Power Commission (Power Wing). Pay Rs. 350—25—500—30—590—EB—30—830. Age 45 years and below. Qualifications essential (i) Degree of a recognised university or equivalent. (ii) Diploma or high proficiency certificate in Russian language of a recognised institution or equivalent. (iii) About three years' experience of teaching Russian or translation/interpretation work from Russian into English and vice-versa.

13. Four Junior Scientific Officers, Directorate General of Inspection, Department of Defence Production, Ministry of Defence. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age preferably below 30 years. Qualifications essential: Second class degree in Civil Engineering (for first post), Metallurgical Engineering (for second post), Electrical Engineering (for third post) and Mechanical Engineering (for fourth post), of a recognised university or equivalent.

14. One Assistant Professor in Applied Mechanics, Tripura Engineering College, Government of Tripura. Pay Rs. 600—40—1000—50/2—1150. Age 40 years and below. Qualifications essential (i) First or second class degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) About five years' teaching and/or professional experience. (iii) Special knowledge of any one or more of the following subjects: Fluid Mechanics, Theory of Structure, Theory of Machines.

15. Two Lecturers (Grade I) in Mechanical Engineering, Polytechnic Institute, Narsingarh, Tripura. Pay Rs. 350—350—380—380—30—590—EB—30—770—40—850. Age 40 years and below. Qualifications essential (i) Degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) Adequate teaching experience.

16. One Lecturer in Civil Engineering (Public Health), Tripura Engineering College, Tripura. Pay Rs. 350—350—380—380—30—590—EB—30—770—40—850. Age 30 years and below. Qualifications essential: At least second class degree in Civil Engineering (Public Health) of a recognised university or equivalent.

17. One Professor of Anatomy, Ministry of Health, Family Planning, Works, Housing & Urban Development. Supertime Grade II of C.H.S., Class I. Pay Rs. 1300—60—1600—100—1800 plus non-practising allowance @ Rs. 600 p.m. Age 50 years and below. Qualifications essential (i) A recognised medical qualification included in the First or Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956 Holders of educational qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate degree qualifications in Anatomy, e.g. Ph.D. (Anat.), M.Sc (Medical) with Anatomy, D.Sc. (Medical Anatomy), or equivalent (iii) Twelve years' standing

ఆకాశవాణి

ఆదివారం ఏప్రిల్ 19

విజయవాడ

(357 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6-00 వందేమాతరం, 6-10 భక్తి రంజని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సూక్తిముక్తావళి, 6-50 పాంపనులు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతశిక్షణ, 8-15 ఆంగ్లంలో వార్తలు, 8-30 బొమ్మరిల్లు. మ॥ 11-45 చిత్రతరంగిణి. 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 రంగవల్లి. 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-40 పసిడిపంటలు 1-50 తెలుగులో వార్తలు, 3-00 "మారిన విలువలు"-నాటిక, 5-30 చిప్పాడ చిట్టి: క్లారినెట్, 5-55 స్థానిక ప్రకటనలు, 6-00 ఆంగ్లంలోవార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 హలికథ. 6-25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం, 6-30 హరికథ. 7-00 తెలుగులో వార్తలు, 7-15 పంటనీమలు, 7-45 తరుణధారతి, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 రాగం, తానం, పల్లవి. 10-30 ఆంగ్లంలోవార్తలు, 10-35 జనగిణ, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—ఎ

405-4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6-25 వందేమాతరం, 6-30 భక్తి రంజని, 7-00 తెలుగులో వార్తలు. 7-15 సంగీత శిక్షణ, 7-45 స్తుతిమాల. 8-15 ఆంగ్లంలో వార్తలు, 8-30 పడోలిన్, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 రంగవల్లి. 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-40 చిత్రసీమ, 1-50 తెలుగులో వార్తలు, 2-00 చిత్రసీమ, 2-15 బాలమనోరమ, 5-55 ప్రసారవిశేషాలు, 6-00 ఆంగ్లంవార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-25 వ్యవసాయదారులకు, 6-30 గ్రామసీమలు. 7-00 తెలుగులో వార్తలు, 8-15 ప్రసంగం, 9-00 ఆంగ్లంలో వార్తలు, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-35 ప్రసారసమాప్తి.

హైదరాబాద్—బి

288 మీ (1060 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సుగంధసంగీత్, 7-00 పమోలిన్, మ॥ 2-10 ఉర్దూలో వార్తలు, 2-20 సుగంధసంగీత్, 8-45 హిందీలో వార్తలు, 9-30 ఉర్దూలో కార్యక్రమం, 10-30 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ

416-7 మీ (720 కిలోహెర్జ్)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సంగీతామృతం, 7-15 తమిళంలో వార్తలు, 8-45 నేయర్ విరుప్పం, 10-55 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1-00 వీణ, 1-30 చిత్రగానం, 1-40 వాద్యగోష్ఠి, 3-00 చిత్రగానం, 3-30 నాటక సమ్రాహం, సా॥ 6-30 కార్మికులు, 6-00 కార్యక్రమవివరణ, 7-15 తమిళంలో వార్తలు 7-30 వ్యవసాయదారులు, 9-00 ఆంగ్లంలో వార్తలు, 11-00 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు-బి

211.3 మీ (1420 కిలో హెర్జ్)

ఉ॥ 6-55 వందేమాతరం, మంగళధ్వని, 7-00 తెలుగులో వార్తలు, 7-15 అంజలి గీతం, 8-15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1-30 ఆంగ్లంలోవార్తలు, 1-50 తెలుగులో వార్తలు, 2-00 సంబరాలరాంబాబు-సంగీత శబ్దచిత్రం, సా॥ 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-05 కార్యక్రమవివరణ, 7-00 తెలుగులో వార్తలు, 7-30 గీతమాలిక 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 స్పాట్‌లిట్. 10-30 ఆంగ్లంలోవార్తలు. 10-35 ప్రసార సమాప్తి

దక్షిణ మధ్య రైల్వేకు చెందిన లోకో షెడ్డులలో, వర్క్‌షాపులలో పనిచేస్తున్న చెయ్యిమండికి సైగా రైల్వే ఉద్యోగులు ఏప్రిల్ 16వ తేదీన నిరసనసభ జరిపినట్లు హుబ్లీ వార్త.

శ్రీకాకుళంలో ముఖ్యమంత్రికి పౌరసన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, ఏప్రిల్ 17— ఇక్కడ జరిగిన స్థానిక పురపాలక సంఘం వారు ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి యువకులు దేశాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగాలనిని, శ్రీకాకుళం జిల్లాలోని రైతులు, కార్మికులు, కైతులు అందరు ఇప్పుడు గాంధీ సిద్ధాంతాలను బలపరచి సోషలిజాన్ని బలపరచిన వారు కావలెనని అన్నారు.

వెనకటి రోజులలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాలు చాలామందికి అలోచనలు లేకెత్తించేవిగా ఉండేవని, నేను ఎవరికీ ఆ తీర్మానాల గోరు అక్కరలేదని, దేనిదారి దానిది అవుతున్నదని, ప్రజలను అప్పుతేంగా ముందుకు నడిపించేట్టు తీర్మానాలకి లేకపోతే దానివల్ల ఏ మేలూ కలగదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అభిప్రాయపడ్డారు.

నానాజాతి ఉద్యోగాలకు ప్రాజెక్టులకు 30, 40 లక్షలు అన్నయిన పోట్టు ప్రోజెక్టు పెడితామని ఆయన అన్నారు.

మునిసిపల్ కౌన్సిల్ చెయిర్మన్ శ్రీ ఎం. ఎ. రిపూఫ్ సన్మానపత్రాన్ని చదివారు.

గిరిజాలయ సంస్థ తరపున శ్రీ దల్లా నరసింహం సన్మానపత్రాన్ని చదివారు.

శాసనసభ్యులు శ్రీ తంగి సత్యనారాయణ, లోకసభ మాజీ సభ్యులు శ్రీ బొడ్డేపల్లి రాజగోపాలరావు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు సభలో ప్రసంగించారు

నెల్లిమర్ల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఏప్రిల్ 17— ఇక్కడకు సమీపాన గల నెల్లిమర్లకు 13 వ శేషన సమ్మిళిత ముఖ్య మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మంత్రులు శ్రీ అనగాని భగవంతరావు, శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు, శ్రీ ఎస్. ఎస్. సూర్యనారాయణ రాజు, శ్రీ ఎస్. ఆర్. ఎస్. అప్పలనాయుడు వచ్చారు.

ఈరు విశాఖజిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ నాగి శీతారామరాజు అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు శ్రీ పి. పాండురంగమూర్తి స్వాగతం పలికారు.

సమితి అధ్యక్షులు శ్రీ డి. ఎస్. వి. వి. రామరాజు ముఖ్యమంత్రికి వినతిపత్రం, ఇతర మంత్రులకు స్వాగత పత్రాలను సమర్పించారు.

నెల్లిమర్ల పంచాయతీ సర్పంచ్, జూట్ మిల్లు ఉద్యోగుల యూనియను వారు, మిల్లు గ్రామిక సంఘంవారు ముఖ్యమంత్రికి వినతి పత్రాలను సమర్పించారు.

నెల్లిమర్ల ప్రాంతంలోని తరపావతి నది మీద ఆనకట్ట నిర్మాణానికి ఇంజనీరింగ్ [illegible] ఇచ్చారు తుదిరూపం ఇవ్వగానే [illegible] మార్గాన్ని [illegible] చేస్తుంటుంది. [illegible] తెలిపారు.

[illegible] ప్రసంగించారు.

పార్వతీపురం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న పార్వతీపురంలో ఉత్కర్ష హరిజనుల కాంగ్రెసు మహాసభను ప్రారంభించారు.

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు, మంత్రులు శ్రీ అనగాని భగవంతరావు, శ్రీ దానరి పెరుమాళ్ళు సభలోపాల్గొన్నారు. శాసనసభ్యులు శ్రీ పోతులు గున్నయ్య సభకు అధ్యక్షత వహించారు.

శాసనసభ్యులు శ్రీ వేముల కూర్మయ్య ప్రసంగిస్తూ, అంటరానితనం దీనంలో ఇంకా వున్నదని, ప్రభుత్వం చేస్తున్న పారమిక సంక్షేమ కార్యాలు ప్రజలకు తెలియవలెనని, హరిజన కార్యకర్తలను జీతాలపై వియమించి మంచిదని అన్నారు.

రామభద్రపురం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రామభద్రపురంలో పాలశీతల శీతలగారాన్ని ప్రారంభిస్తూ, దేశంలో అయిదేండ్లు గల బాలబాలికలందరకు పాలు ఉచితంగా పంచే పథకాన్ని అలోచిస్తున్నామని, కేర్ సంస్థ నుంచి సహాయంగా అందిన పాలపొడిని కొందరు అమ్ముకుంటున్నారని, జిల్లా సంక్షేమాధికారి ఉరికిక్ష చేసినా పాపం లేదని, కాని న్యాయస్థానాలు అంగీకరించవని అభిప్రాయపడ్డారు.

చినబొండపల్లి

ముఖ్యమంత్రి చినబొండపల్లి హరిజన కాలనీకి ప్రారంభోత్సవం చేస్తూ, గాంధీజీ హరిజనులకు సేవ చేసి అపకీర్తిపాలు అయ్యారన్నారు. సేవ వాళ్ళకు సేవ చేస్తే దేవుడు హర్షిస్తాడని ఆయన అన్నారు.

శాసనసభ్యులు శ్రీ పోతుల గున్నయ్య స్వాగతం పలికారు.

శ్రీ కర్ణ రాజ శేషగిరిరావు రచనకు బహుమతి

విశాఖపట్నం, ఏప్రిల్ 17— హిందీయేతర ప్రాంతీయహిందీ కళాశాలలను ప్రోత్సహించే పథకం కింద డాక్టరు కర్ణ రాజ శేషగిరిరావు రచించిన "పారోంకా వహార్" అనే గ్రంథాన్ని ఉత్తమ రచనగా స్వీకరించి, అయిదు వందల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఇటీవల బహూకరించినది.

"వాణి" అనే పేరుతో ఆయన వచనస్కృత కావ్య సంకలనాన్ని ఉత్తమ రచనగా స్వీకరించి గ్రంథ ప్రచురణార్థం కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ సంస్కృతి విభాగం అర్థికసాయం చేసినది.

'పద్మశ్రీ' రేలంగికి రాజమండ్రిలో కనకాభిషేకం

'నటసార్వభౌమ' బిరుదు ప్రదానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఏప్రిల్ 17— "పద్మశ్రీ" బిరుదు పొందిన ప్రసిద్ధ హాస్యనటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్యకు మొన్న ఇక్కడి మున్సిపల్ ప్రాంగణంలో రాజమండ్రి [illegible] ప్రజల సత్కార సమితి [illegible] మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ [illegible] సుబ్రహ్మణ్యరావు కనకాభిషేకం చేసి [illegible] సమర్పించారు.

[illegible] ఉపాధ్యక్షుడు శ్రీ పెడూరి సత్యనారాయణ స్వాగతం పలికారు.

సభకు జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య అధ్యక్షత వహించారు.

సత్కార సమితి తరపున శ్రీ రేలంగికి "నటసార్వభౌమ" బిరుదును శ్రీ మాలకొండయ్య ప్రదానంచేయగా, పల్లా బిడ్డి శ్రీ పి. శ్రీరాములు బిరుదు ప్రదానం చేశారు.

సత్కార సమితి తరపున శ్రీ రామారావు, గౌతమి గ్రంథాలయం తరపున శ్రీ మహీధర జగన్మోహనరావు శ్రీ రేలంగికి సన్మాన పత్రాలను చదివి సమర్పించారు. శ్రీ డి. పి. సుబ్బారావు సందేశాలను చదివారు.

పల్లా బిడ్డి శ్రీ పి. శ్రీరాములు సభను ప్రారంభం చేస్తూ, శ్రీ రేలంగి నటనా వైభవాన్ని, దాతృత్వాన్ని ప్రశంసించారు.

సభలో శ్రీయుతులు దేవత్తయ్య, [illegible] రావు, ఆనాల వెంకట [illegible]రావు, చెరుకుమిల్లి భాస్కరరావు, [illegible] సత్యనారాయణరావు ప్రభృతులు శ్రీ రేలంగి సేవలను కొనియాడారు.

"నటమిత్ర" శ్రీ పి. బి. శ్రీధరి కళాకేంద్రమైన ఈ నగరంలో నాటకాలను ప్రచారంచుకోవడానికి తియేటరు నిర్మాణానికి శ్రీ రేలంగి సహకరించవలెనని కోరారు.

రాజమండ్రిలో ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మాణానికి తాము తప్పక సహకరించుదుమని శ్రీ రేలంగి వెంకట్రామయ్య ప్రకటించారు.

సభకు ముందు 'పద్మశ్రీ' రేలంగిని పురవీధులలో పెద్దఎత్తున ఊరేగించారు.

శ్రీ సుబ్బరామదాసుకు "త్యాగభూషణ" బిరుదు

కాళహస్తి సన్మానసభలో ప్రదానం

("ఆంధ్రజ్యోతి" విలే--)

కాళహస్తి, ఏప్రిల్ 17—శ్రీ బి. గోవిందకిట్టి అధ్వర్యాన ఏర్పడిన సర్దార్ సుబ్బరామదాసు పౌర సన్మానసభ శ్రీ ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో మొన్న శ్రీ అద్దూరు బలరామిరెడ్డి అధ్యక్షతన జరిగినది.

శ్రీమాన్ అనంతశయనం అయ్యంగార్ తమ ప్రారంభోపన్యాసంలో సర్దార్ సుబ్బరామదాసు 1929 నుంచి బాపూజీ ఆదేశానుసారం దేశ స్వాతంత్ర్య పోరాటంలో అకనే సంవత్సరాలు జైలు జీవితం అభవించారన్నారు.

సభలో శ్రీ ఎం. సుబ్రహ్మణ్యరాజు కూడా మాట్లాడినపిదప స్వాగత పత్రాన్ని ఇచ్చి, "త్యాగభూషణ" బిరుదును ప్రదానం చేసి, కాళ్ళకు శాలువను బహూకరించారు.

శ్రీ చింతాల రంగనాథంశెట్టి, శ్రీ ఆర్. రాధాకృష్ణయ్య నూతన వస్త్రాలను బహూకరించారు. శ్రీ గౌతు లచ్చన్న తమ శుభాకాంక్షలతో అర్థనూటపదహార్లను తంతి ద్వారా అందచేశారు.

మునిసిపల్ కౌన్సిల్ వైస్ — చైర్మన్ శ్రీ ఎస్. యల్లప్పరెడ్డి వందన సమర్పణం చేశారు.

శ్రీ బి. ఎస్. కళ్యాణరావు

హైదరాబాద్, ఏప్రిల్ 17— డిప్యూటీ పోలీస్ ఇన్‌స్పెక్టర్-జనరల్ శ్రీ బి. ఎస్. కళ్యాణరావు అడిషనల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా ప్రొమోట్ అయినారు.

అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్‌గా శ్రీ కళ్యాణరావు నిన్న బాధ్యతలు తీసుకొన్నారు.

కాకినాడ ఆఫీసర్స్ క్లబ్‌లో "పద్మశ్రీ" అక్కినేని నాగేశ్వరరావు ప్రసంగించి సప్పటి చిత్రం

డెల్టా ప్రాంతాలలో మురుగు నివారణకై బృహత్పథకం

సిద్ధం చేస్తున్నట్టు చీరాలలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) చీరాల, ఏప్రిల్ 17—

"మురుగునీటి ప్రమాదంవల్ల ఏటేట డెల్టా రైతులు విపరీతంగా నష్టపోతున్నారు. రైతులను ఈ ముప్పు నుంచి కాపాడ్డానికి అయిదేళ్ళలో పూర్తికాగల — సుమారు 80 కోట్ల రూపాయలు ఖర్చుకాగల - మాస్టరు ప్లాన్‌ను తయారు చేస్తున్నాము" అని మొన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర మధ్యతరగతి నీటిపారుదల, మురుగు నివారణ పథకాల శాఖ మంత్రి శ్రీ రొండా నారపరెడ్డి వివరించారు.

రైల్వేస్టేషన్‌కు ఎదురుగా ఉన్న ప్రభుత్వ [illegible] లో చీరాల డ్రెయినేజి సర్కిల్ సూపరింటెండింగ్ ఆఫీసుకు మంత్రి శ్రీ నారపరెడ్డి [illegible] ప్రారంభించారు. ఆ [illegible] డ్రెయినేజి ప్రాజెక్టు అతిథి భవనానికి [illegible] రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కె. [illegible]రెడ్డి శంకుస్థాపన చేశారు.

సభకు [illegible] పాలిటెక్నిక్ చీఫ్ ఇంజనీరు శ్రీ వి. [illegible]నారాయణ అధ్యక్షత వహించారు.

చీరాల [illegible] వర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు [illegible] ఎ. వి. ఎస్. ప్రసాదిరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శ్రీ నజీర్ అహమ్మద్, శ్రీ [illegible] శంకరయ్య తదితర ఇంజనీర్లు [illegible] స్వాగతం చెప్పారు.

సూపరింటెండింగ్ ఇంజనీరు భవనాల వివరాలు తెలియచేస్తూ. ఆఫీసు భవనానికి రు. 105 లక్షలు, అతిథి భవనానికి రు. 45 లక్షలు ఖర్చు కాగలదని, చీరాలలో ఇండ్ల కొరత దృష్ట్యా అయిదు లక్షల ఖర్చు కాగల నిర్మించి [illegible] గృహాల నిర్మాణానికి అంచనాలు తయారు [illegible]గా ఉన్నాయని, దీనిని కూడా ప్రభుత్వం ఆమోదించవలెనని అర్థించారు.

ఈ బడ్జెట్ [illegible] ఈ పథకాలకు అయిదు కోట్లను [illegible]యిరవి. వీటిని త్వరగా ముగించవలసి [illegible]నట్లయితే ఖర్చు అంచనాలు పెరిగిపోయే ప్రమాదం ఉన్నదని, ఈ పథకాలవల్ల ఈ [illegible] ప్రాంతం అంతా లాభం పొందగలదని శ్రీ విజయభాస్కరరెడ్డి అన్నారు.

వేటపాలెం సెయింట్ కట్

మంత్రులు ఇక్కడకు [illegible] అయిదు మైళ్ళ దూరాన వున్న వేటపాలెం [illegible] జరిగిన సభలో పాల్గొన్నారు. సభకు ముందు శ్రీ విజయభాస్కరరెడ్డి వేటపాలెం సెయింట్ కట్ కాలువ పనికి. శ్రీ నారపరెడ్డి [illegible] కుంచేరులో డ్రెడ్జింగ్ పనికి ప్రారంభోత్సవాలు చేశారు. వేటపాలెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కె. వెంకన్ననాయుడు, సభికులకు స్వాగతం చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన [illegible] ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీరు జరుగుతున్న [illegible] కార్యక్రమాలను వివరిస్తూ, రు. 40 [illegible] ఖర్చు కాగల రెండు మైళ్ళ అరు [illegible]దూరం వున్న ఈ స్ట్రెయిట్ కట్ కాలువ సంవత్సరమే పూర్తిచేయడానికి [illegible]యించినట్లని సాగిస్తున్నారని, రోజూ రెండు [illegible]మంది కూలీలు పని చేస్తున్నారని అన్నారు. [illegible]లోను రోజుకు 50 వేలమంది పనిచేస్తున్నారు. [illegible] పాలెం స్ట్రెయిట్ కట్ వచ్చే [illegible] పూర్తి కాగలదని, కుంచేరులో డ్రెడ్జింగ్ పని జరుగుతున్నదని వివరించారు.

డాక్టర్ చెన్నారెడ్డి పుత్రిక వివాహం

హైదరాబాద్, ఏప్రిల్ 17 — తెలంగాణా ప్రకాశసమితి అధ్యక్షులు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, తమ పుత్రి చిరంజీవి సౌభాగ్యవతి వనమాలను శ్రీ కె. రామచంద్రారెడ్డి పుత్రుడు చిరంజీవి సుదర్శన్‌కు ఇచ్చి నిన్న రాత్రి వైభవంగా వివాహం జరిపించారు.

ఈ వివాహంతోపాటు డాక్టర్ చెన్నారెడ్డి మేనకోడలు చిరంజీవి సౌభాగ్యవతి రేఖను శ్రీ డి. భీమ్‌రెడ్డి పుత్రుడు చిరంజీవి పాండురంగారెడ్డికి ఇచ్చి వివాహం చేశారు.

ఈ వివాహమహోత్సవాలకు నగరంలోని పలువురు ప్రముఖులు, మంత్రులు హాజరైనారు.

రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ ఎగిక్యూటివ్ కౌన్సిల్ ఎన్నిక

రాజమండ్రి, ఏప్రిల్ 17 — స్థానిక మునిసిపల్ కౌన్సిల్ సమావేశం మొన్న చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతన జరిగినది.

మునిసిపల్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి అధికార పక్షానికిచెందిన శ్రీయుతులు నార శ్రీరాములు, అడారి సాంబమూర్తి, దేరి ముత్యాలరెడ్డి, వనం నాగేశ్వరరావు, ప్రతిపక్షానికి చెందిన శ్రీయుతులు డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు, లోగుల లక్ష్మణరావు, ద్వారా వీర్రాజు ఏకగ్రీవంగా ఎన్నికయారు.

ఉద్యోగులకు పెన్షన్‌ల బట్వాడా

వెంటవెంటనే జరగవలెనని ప్రభుత్వానికి విజయనగరం మునిసిపల్ కౌన్సిల్ సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఏప్రిల్ 17— ఇటీవల జరిగిన స్థానిక పురపాలక సంఘం సమావేశంలో శ్రీ ఎం. చిన్న 1-4-67 నుంచి రిటైరుఅయిన ఉద్యోగస్తులకు ప్రభుత్వం వారు వెంటనే పెన్షనను ఇప్పించవలెనని, ప్రభుత్వంవారే జారీ చేసిన జి. ఓ. 444ను ఇంకా అమలుజరుపకపోవడం కడు శోచనీయమని ప్రతిపాదించిన తీర్మానాన్ని కౌన్సిల్‌వారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ ఎం. చిన్న మాట్లాడుతూ, ప్రభుత్వం వారి ఉత్తర్వులను తీవ్రంగా ఖండించారు.

1-4-67 వ తేదీ తరువాత రిటైరు అయిన మునిసిపల్ ఉద్యోగస్తులు ఇప్పటు పెన్షన్‌ను పుచ్చుకొనకుండానేచనిపోయారని, వారి వారసులకు దానిని ఇప్పవలెనని ఆయన కోరారు.

కౌన్సిల్‌వారు ఇదివరలో వాయిదాపడిన అన్ని తీర్మానాలను తిరిగి చర్చించారు.

సర్వశ్రీ ఎన్. ప్రకాశరావు, బి. చిరంజీవి రావు, చింతపల్లి నారాయణ, డి. వి. సత్యనారాయణ, అర్. పెద్దనాథస్వామి తదితరులు మాట్లాడుతూ, ఆ విషయాల గురించి తీవ్రంగా విమర్శించారు.

చైర్మన్ శ్రీ ఎ. అప్పన్నదొర తగు విధంగా సమాధానాలను చెప్పారు.

కౌన్సిల్‌వారు రాత్రి పది గంటల వరకు కూర్చుని అన్ని అంశాలను పూర్తిగా చర్చించారు.

రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ ఎగిక్యూటివ్ కౌన్సిల్ ఎన్నిక

రాజమండ్రి, ఏప్రిల్ 17 — స్థానిక మునిసిపల్ కౌన్సిల్ సమావేశం మొన్న చైర్మన్ శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతన జరిగినది.

మునిసిపల్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి అధికార పక్షానికిచెందిన శ్రీయుతులు నార శ్రీరాములు, అడారి సాంబమూర్తి, దేరి ముత్యాలరెడ్డి, వనం నాగేశ్వరరావు, ప్రతిపక్షానికి చెందిన శ్రీయుతులు డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు, లోగుల లక్ష్మణరావు, ద్వారా వీర్రాజు ఏకగ్రీవంగా ఎన్నికయారు.

కొరిందేడులో శ్రీ జొగర్లమూడి శివరామప్రసాద్ అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి ప్రసంగిస్తున్న చిత్రం

బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్యాకెట్టుకు హెచ్చు కప్పుల మంచి టీ

క్రీడాభిరామం

డేవిస్‌కప్ టెన్నిస్ తూర్పుజోన్ పోటీలు

ఇండియా, సింహళంమధ్య నేడే ప్రారంభం

బొంబాయి, ఏప్రిల్ 17—

ఖార్ జింఖానావద్ద రేపు ప్రారంభం కానున్న డేవిస్ కప్ తూర్పు మండలం "బి" సెక్షన్ టెన్నిస్ ఫైనల్స్ మొదటి సింగిల్స్‌లో ఇండియా క్రీడాకారుడు జయదీప్ ముఖర్జీ సింహళానికి చెందిన బెర్నార్డ్ పింటోతో పోటీ పడతారు.

మరొక సింగిల్స్‌లో ప్రేమజిత్‌లాల్ (ఇండియా)తో ఎస్. కుమార(సింహళం) ఆడతారు.

ఇక్కడి రాజభవన్‌వద్ద మహారాష్ట్ర గవర్నర్ నవాబ్ అలీ యావర్‌జంగ్ డ్రా తీసారు.

ఆదివారంనాడు జరిగే డబుల్స్ పోటీలో లాల్, ముఖర్జీలు పింటో, కుమారలతో ఆడతారు.

ఇంతవరకు జరిగిన పోటీలలో సింహళం ఇండియాను ఓడించలేదు. గతంలో నాడిచిన రికార్డు ఇటీవల పాట్నాలో పాకిస్తాన్‌ను ఓడించడాన్నిబట్టి చూస్తే, ఇండియా జట్టు విజయావకాశాలు హెచ్చుగా కలవని చెప్పవచ్చు.

ఈ పోటీలో విజేతలు "ఎ" సెక్షన్ విజేతలు, ఆస్ట్రేలియా లేదా జపాన్‌పై తూర్పు మండలం ఫైనల్స్‌లో ఆడతారు.

టోర్నమెంటు కార్యదర్శి షేక్ జహీరుద్దీన్ తెలియజేశారు.

మహిళల పోటీ ఫలితాలు: నాగపూర్‌కు చెందిన యువగ్ క్రీడామండలి స్కోరు 105-27తో మద్రాస్ జట్టును ఓడించింది.

పురుషుల పోటీ: హైదరాబాద్ బిలిపోన్స్ జట్టు స్కోరు 46-11 తో జయధ్వాని మండలి డిగ్లాస్ జట్టును, మైసూరు స్కోరు 28-6తో బొంబాయి స్టేట్ బ్యాంకు జట్టును ఓడించాయి.

హైదరాబాద్, హనుమాన్ వ్యాయామశాల జట్టు స్కోరు 13-0తో బొంబాయి స్టేట్ బ్యాంకును ఓడించింది. హైదరాబాద్ బిలిపోన్స్ జట్టు స్కోరు 48-17తో మద్రాసు జట్టుపై, హనుమాన్ వ్యాయామశాల జట్టు స్కోరు 17-15 తో ఆంధ్ర జట్టుపై గెలుపొందాయి.

నాగపూర్ మహిళా కబాడీ జట్టు మద్రాస్‌పై విజయం

గుంటూరు టోర్నమెంట్స్‌లో

గుంటూరు, ఏప్రిల్ 17— ఇక్కడ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరుగుతున్న అఖిల భారత కబడీ టోర్నమెంటులో విన్న బొంబాయికి చెందిన ప్రవయోగ మండలి నాగపూర్‌కు చెందిన యువగ్ క్రీడామండలిపై స్కోరు 52-16తో ఓడించింది.

టోర్నమెంటుకు వాణిజ్య శాఖ మంత్రి శ్రీ పి. అంకినీడు ప్రసాదరావు ప్రారంభోత్సవం చేశారు. సభకు శాసనసభ్యులు శ్రీ నిహార్, హనుమయ్య అధ్యక్షత వహించారు.

ఈ పోటీలో 18 పురుషుల జట్టులు, ఆరు మహిళా జట్టులు పాల్గొంటున్నట్లు

రాయ్‌బరేల్లీలో ప్రధాని ఇందిరా గాంధి బహిరంగసభలో ప్రసంగిస్తున్నప్పటి చిత్రం

ఆసియన్ యువజన ఫుట్‌బాల్ టోర్నమెంట్

బర్మా జట్టుపై ఇండోనీసియా గెలుపు

మనీలా, ఏప్రిల్ 17— ఇక్కడి జరుగుతున్న 12 వ ఆసియన్ యువజన ఫుట్‌బాల్ టోర్నమెంటులో విన్న మొదటి రౌండులో ఇండోనీసియా జట్టు స్కోరు 1-0 తో బర్మాపై గెలుపు సాధించింది.

మరొక గేములో హాంకాంగ్ స్కోరు 6-1తో అనుభవంలేని బ్రూనై జట్టును అవలీలగా ఓడించింది.

హుజూరాబాదు మార్కెటింగ్ సొసైటీకి కొత్త పాలకవర్గం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరాబాదు, ఏప్రిల్ 17— నల్లగొండ జిల్లా హుజూరాబాదు మార్కెటింగ్ సొసైటీ నూతన కార్యవర్గం సభ్యులు మొన్న శ్రీ ముంద్రా నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశమై సొసైటీ అధ్యక్షులుగా శ్రీ వీరపల్లి వెంకటసుబ్బారావును, ఉపాధ్యక్షులుగా శ్రీ వీర రాఘవరెడ్డిని ఎన్నుకున్నారు.

నూతనంగా పాలకవర్గం సభ్యులు సర్వశ్రీ ముంద్రా నాగేశ్వరరావు, వీరపల్లి వెంకటసుబ్బారావు, వీర రాఘవరెడ్డి, కొంజేటి ఓంకారం, త్రిపురెట్టి రామయ్య, పళ్ళ రాంరెడ్డి, కందర్ల వెంకటేశ్వరరావు, గుడుగుంట్ల నారాయణ, సోమగాని రామయ్య, వంకాయలపాటి చిన్నయ్య ఏకగ్రీవంగా ఎన్నికయారు.

మార్కెటింగ్ సొసైటీ ఎన్నికల నిర్వహణంలో ప్రముఖపాత్ర వహించిన శ్రీయుతులు గాయం సీతారామరెడ్డి, గుడుగుంట్ల అప్పయ్య, కె.వి. రెడ్డి, ఎన్.వి. రామారావు, కోడె చెన్నయ్య నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను, కార్యవర్గం సభ్యులను అభినందించారు.

ఎన్నికలను శ్రీ ఖురేషీ నిర్వహించారు.

విపణి వీధి

విజయవాడ, ఏప్రిల్ 17—

బులియన్ మార్కెట్

వెండి 1 కిలోగ్రాము	613.00
10 గ్రాములు	5.15

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	590.00
పాలకొల్లులో	560.00
అమలాపురంలో	600.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్ల 75 కి. గ్రా.	40.00
నెంబర్లు	—

బియ్యం

అక్కుపట్ల (కొత్తవి) 100 కి. గ్రా	83.00
నెంబర్లు (పాతవి)	130.00

అపరాలు

కందులు	101.00
మినుములు	110.00
పెసలు	104.00
శనగలు	110.00
వేరుశనగకాయ	—
వేరుశనగ పప్పు	—
వేరుశనగ నూనె	490.00

మద్రాసు మార్కెట్టు

మద్రాసు, ఏప్రిల్ 17

వేరుశనగపప్పు	168.00
వేరుశనగ నూనె	460.00
వేరుశనగ పిండి	46 50
ఆముదం నూనె	310.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, ఏప్రిల్ 17— శ్రీ కె. జయప్రకాష్ రామ్ అండ్‌కో వారి వద్ద నేటి ధరవరలు ఈ కింది విధంగా వున్నాయి ఫోన్: నెం. (43989).

(ధరలు 100 కె. జి. లకు)

తెల్లజొన్నలు	75.00	88.00
పచ్చి జొన్నలు	64.00	67.00
పచ్చ జొన్నలు	64.00	67.00
పసుపు	367.00	373.00
కందులు	110.00	116.00
చిన్న కందులు	—	—
ఎర్ర కందులు (చిన్నవి)	95.00	100.00
పెసలు	100.00	112.00
మినుములు	100.00	110.00
శనగలు	105.00	108.00
ఉలవలు	45.00	46.00
బెల్లం	45.00	55.00
సజ్జలు	63.00	64.00
తైదులు	60.00	62.00
మొక్క జొన్నలు	65.00	66.00
మిరపకాయలు	450.00	580.00
చింతపండు	135.00	200.00
ఎల్లిగడ్డలు	150.00	220.00
ఉల్లిగడ్డలు	22.00	27.00
గోధుమలు	95.00	110.00
ఎర్రగోధుమలు	—	—
కుసుములు	128.00	129.00
నువ్వులు	250.00	300.00
ఇలాతిపలుకులు (పెద్దవి)	250.00	260.00
అముదాలు	127.00	128.00
వత్తి గింజలు	—	—
పెద్ద కందిపప్పు	140.00	150.00
చిన్న కందిపప్పు	134.00	142.00
పైసరపప్పు	138.00	146.00
మినపపప్పు	138.00	148.00
శనగపప్పు	130.00	136.00
పిరిశనగపప్పు	116.00	118.00
ధనియాలు	195.00	240.00
ఇలాతికాయ	145.00	150.00

ఖమ్మం జిల్లా అడవులలో ఫారెస్టు గార్డు అపహరణ

సర్వలెట్ల బృందంచే

కొత్తగూడెం, ఏప్రిల్ 17— ఖమ్మం జిల్లాలోని ఎనుముకొన్న అడవులలో సర్వ లైట్లు దాడిచేసి ఫారెస్టు గార్డును ఎత్తుకొని పోయినట్లు ఇటీవల చేసిన ఒక పిర్యాదువల్ల తెలుస్తున్నది.

గుండల గ్రామం సర్పంచ్ ఇంటిపై సర్వలైట్లు దాడిచేసి, ఇంటిలోని వారిని కొట్టి 20 వేల రూపాయల విలువైన ఆభరణాలను, నగదును దోచుకొని పోయినట్లు కూడా తెలియవచ్చింది.

పెద్ద మొత్తాలను తమను చెల్లించవలసిందిగా తమిళ భాగ్యవంతులను సర్వలైట్లు ఉత్తరాలు వ్రాశారట కూడా.

భారతీయ జనసంఘ్ కార్యవర్గం

శ్రీ యజ్ఞదత్తశర్మ

హైదరాబాద్, ఏప్రిల్ 17 — భారతీయ జనసంఘ్ కార్యవర్గ సమావేశాలు శ్రీ యజ్ఞదత్తశర్మ ఈనెల 19 వ తేదీన హైదరాబాద్ ప్రభుత్వ డిస్పెన్సరీ వద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

అదే రోజు సాయంత్రం 5 గంటలకు సుల్తాన్‌బజార్ నాయకరావు భవన్‌వద్ద జరిగే నగర ప్రముఖుల సమావేశంలో శ్రీ శర్మ ప్రసంగిస్తారు.

మలబార్ ప్రాంతంలో సర్వలైట్ల ముఠాలు జరిపిన హత్యాకాండ గురించి విచారణ జరపడానికి తగు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కేరళ ప్రజాసోషలిస్టు పార్టీ ప్రభుత్వాన్ని కోరినట్లు తిరువేంద్రం వార్త.

విజయవాడలో లెనిన్ శతజయంతి

చిత్ర ప్రదర్శనకు డాక్టర్ ఉప్పల లక్ష్మణరావుచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 17 — శ్రీ లెనిన్ మహాశయుడు నిరాడంబర జీవియని, కార్మిక, కర్షక, విద్యార్థివర్గాల శ్రేయోభిలాషియని, అటువంటి ప్రముఖ వ్యక్తి శతజయంతి ఉత్సవాలు జరుపుకొనడం శుభదాయకమని విన్నపాయంత్రం ఇక్కడి హనుమాన్ గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన చిత్ర ప్రదర్శనకు ప్రారంభోత్సవంచేస్తూ డాక్టర్ ఉప్పల లక్ష్మణరావు ప్రస్తుతించారు.

శ్రీ లెనిన్ ప్రజల మనిషని, ప్రజా శ్రేయస్సుకే అయన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. చిన్నతనంలో అయన పెంకితనంగా పుండేవారని, ఆ లక్షణాలను సహితం గమనించ లాగారని, అయినా అయన చేసిన పనులు కలకాలం నిలిచి, లోకం విద్యార్థులకు సహాయపడ్డాయని, వారాన్నింటిని మన్నించి అందుకోవాలని అన్నారు.

లెనిన్ శతజయంతి ఉత్సవాల సంఘ అధ్యక్షులు డా. గడ్డి రామకృష్ణప్రసాదరావు తొలుత ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించారు.

విజయవాడ పట్టణ పబ్లిక్ అధ్యక్షులు శ్రీ ఎన్. చక్రపాణిరావు సభకు అధ్యక్షత వహిస్తూ, ఇటీవలే అన్ని రాజకీయ పక్షాలు లెనిన్ శత జయంతి ఉత్సవాలను నిర్వహించాయని, ఎన్నతగిన విజయమని అన్నారు. గాంధీజీ తరవాత లెనిన్ మహాశయుని నేడు అంతా స్మరిస్తున్నారని, లెనిన్ లేకపోయినా నేడు దేశంలో లెనిన్ మార్గం చిరస్థరణీయంగా నిలిచి వుందని అన్నారు.

శ్రీయుతులు వేమూలపల్లి కృష్ణ, మోటూరి హనుమంతరావు, బూరాడి సీతారామయ్య, కొన్నుల లక్ష్మయ్య, తోట సి. పి. రాఘవయ్య, శ్రీ లెనిన్ మహాశయుని జీవిత విశేషాలను వివరించారు.

ఉత్సవాలు నెలరోజులు ఈనెల 22వ తేదీకు ఇక్కడి జరుగుతాయి.

శ్రీలంకలో రాత్రి జరిగిన సభలో మార్క్సిస్టువాది కార్యదర్శి బాలా రాములు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చెన్నా తిరుమలరావు, వెల్లంకి సుబ్బారావు, కర్నాటి రామమోహనరావు తదితరులు ప్రసంగించారు.

భద్రాచలంలో టూరిస్ట్ కేంద్రం

మంత్రి శ్రీ వాసుదేవరావు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, ఏప్రిల్ 17— భద్రాచలం ముఖ్య యాత్రా స్థలాలలో ఒకటి కనుక ఇక్కడి టూరిస్ట్ కేంద్రాన్ని నెలకొల్పడం సముచితమని సమాచార మంత్రి శ్రీ వాసుదేవరావు మొన్న ఇక్కడి విలేకరులతో అన్నారు.

ఈ కేంద్రం పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ అధీనంలో వుంటుందని చెప్పారు.

జిల్లాలలో ప్రదర్శనం అనుమతి పొందిన విలేకరులకు తమ ప్రాంతంలో ఆర్. టి. సి. ఎజూణసౌకర్యాలు లభించగలవని చెప్పారు.

సమితులలో పనిచేసే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లకు స్వతంత్ర స్థానం వుంటుందని కూడా శ్రీ వాసుదేవరావు పేర్కొన్నారు.

ఆంధ్ర యూనివర్సిటీ

ఎం. ఇ. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, ఏప్రిల్ 17— 1970 ఏప్రిలలో జరిగిన ఎం.ఇ. పార్ట్ టెస్టర్ పరీక్షలలో కిగివ విజయనగరం నెంబర్లగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు ఆంధ్రయూనివర్సిటీ పరీక్షల నిర్వహణాధికారి ప్రకటిస్తున్నారు:

ఎలెక్ట్రికల్ ఇంజినీరింగ్

(ఎ) ఎలెక్ట్రికల్ మెషిన్స్

హార్డ్ పరీక్ష: 55 58 59.

అడ్వాన్స్‌డ్ మాథమెటిక్స్ I: 58 63.

మెటీరియల్స్ టెక్నాలజీ (ఎలెక్ట్రికల్): 55 మార్కులు.

ట్రాన్స్‌మిషన్ ఇన్‌కిలియర్ సిస్టమ్స్: 58 61 62 63

(బి) పవర్ సిస్టమ్ ఇంజినీరింగ్

హార్డ్ పరీక్ష: 65 మార్కులు.

అడ్వాన్స్‌డ్ మాథమెటిక్స్ I: 64 66 68 70 71.

మెటీరియల్స్ టెక్నాలజీ (ఎలెక్ట్రికల్) 64 66.

ట్రాన్స్‌మిషన్స్ ఇన్‌కిలియర్ సిస్టమ్స్ 64 65 68 70.

మెకానికల్ ఇంజినీరింగ్

మెషీన్ డిజైన్

హార్డ్ పరీక్ష: 72 74 76 80 81 82 83.

అడ్వాన్స్‌డ్ మాథమెటిక్స్ I: 73 79 88

మెటీరియల్స్ టెక్నాలజీ 86 87 88 89.

అడ్వాన్స్ స్ట్రెంత్ 73 75 79.

తీర్చి

వేసవి తరగతులు
క్లాసులు ఏప్రియల్ 27 నుండి జూన్ 1 వరకు
అడ్వాన్స్ ఇంటర్ మీడియట్ (తెలుగు ఇంగ్లీషు మీడియం)
మరియు పి.యు.సి...
70 సెప్టెంబరు మెట్రిక్, పి.యు.సి X క్లాసు
అన్నితరగతులకు ప్రాక్టికల్స్, సదుపాయము,
హాస్టలు వసతులు గలవు.
కాంతా ట్యుటోరియల్ కాలేజి
బ్రాడీపేట, గుంటూరు-2 :: ఫోన్: 21522

జియంతి
దేశపు
ఎగుమతి
దిగుమతుల
వ్యాపారానికిదోహదం చేస్తుంది
అధునికమైన బల్క్ క్యారియర్లు, టాంకర్లు, ఓర్/ఆయిల్ క్యారియర్లు, యింకా
వరకులను తీసుకు వెళ్లే పడవలలో

జియంతి షిప్పింగ్ కంపెనీ లిమిటెడ్
టెలిఫోన్: 214334 (5 లైన్లు) టెలిగ్రామ్స్: జియంతి
షేరింగ్ పీపుల్స్
జి షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

మీ రూపాయి ఒక సదుపయోగానికి తోడ్పడనీయండి —
అది మీకు మీ అదృష్టం తెచ్చిపెట్టడానికి తోడ్పడవచ్చుకూడ
త్వరపడండి!

వెల్ ఫేర్ ఫండ్ 11 వ రాఫిల్ డ్రా తేదీ త్వరగా వచ్చేస్తోంది!
లక్షమంది అప్పుడే టిక్కెట్లు కొన్నారు
మీరు మాత్రం ఎందుకు కొనకూడదు ఈ రోజు?
రు. 5 లక్షలు గెలవండి
ఒక టిక్కెట్టు ఒక రూపాయి మాత్రమే
ఏజెంట్లకు శుభవార్త!
బహుమతి గెలిచిన టిక్కెట్టుపై విక్రేతలకు 10% బోనసు
ఒక్క టిక్కెట్టు 5 లక్షల విలువ గల 356 బహుమతులన్నీ గెలవవచ్చును
100 టిక్కెట్లు ఖరీదు రు. 75/- మాత్రమే. టిక్కెట్ల సొమ్ము ముందుగా చెల్లించవలెను
బహుమతుల జాబితా

1	మొదటి బహుమతి	రు 2 లక్షలు		రు. 2,00,000
2	రెండవ బహుమతులు	ఒక్కొక్కటి	రు. 40 000	రు. 80,000
3	మూడవ బహుమతులు	..	రు. 20,000	రు. 60,000
10	నాల్గవ బహుమతులు	..	రు. 5,000	రు. 50,000
40	అయిదవ బహుమతులు	..	రు. 1,000	40 000
100	ఆరవ బహుమతులు	..	రు. 500	రు. 50,000
200	ఏడవ బహుమతులు	..	రు. 100	రు. 20,000
356	మొత్తం బహుమతులు			రు. 5 00,000

గరిష్టసంఖ్య టిక్కెట్లు అమ్మిన విక్రేతలకు బహుమతులు: 1వ బహుమతి రు 2,500-, 2వ బహుమతి 1500-, 3వ బహుమతి 1000
డ్రా తేదీ : 30—4—1970
టిక్కెట్లు సొమ్ము ముందుగా చెల్లించి టిక్కెట్టును దిగువ చోటునుంచి పొందవచ్చును.
ఆనరరీ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ వెల్ ఫేర్ ఫండ్,
హెచ్. నెం. బి. 5-8-51, లక్ష్మి భవన్, పతేనుల్లాన లేన్, నాంపల్లి హైదరాబాద్ 1
గ్రామ్: 'WELFARE' ఫోన్: 56004
తాళూరి వి. హరిప్రసాద్, ఆనరరీ సెక్రటరీ
బహుళ్యము — అభ్యుదయము — ఆంధ్రప్రదేశ్ వెల్ ఫేర్ ఫండ్ లక్ష్యములు

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd Vijayawada-2 Editor · Narla Venkateswara Rao